



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 సంచిక : 28 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ సోమవారం 20 అక్టోబర్ 2025 పేజీలు : 12 వెల : 2/-


## జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరం

సూపర్ జీఎస్టీతో దేశంలో పెరిగిన వస్తువుల అమ్మకాలు

అవగాహనలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించిన మంత్రి కొలుసు పార్థసారధి



**ఏలూరు/నూజివీడు**

జీఎస్టీ సంస్కరణలు కారణంగా మన దేశ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని రాష్ట్ర గహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ' కార్యక్రమంలో భాగంగా ఆదివారం నూజివీడు పట్టణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో పెద్ద ఎత్తున జరిగిన బైక్ ర్యాలీ లో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను స్వయంగా బైక్ ని నడుపుతూ ప్రజలను మరింత ఉత్సాహ పరిచారు. బైక్ ర్యాలీ నూజివీడు జంక్షన్ రోడ్డులోని పోతిరెడ్డిపల్లి టర్నింగ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం నుండి ప్రారంభమై చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున సాగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభ్యలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారధి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని, ప్రజల ఆర్థికాభివద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ప్రజలకు మేలు జరిగేలా, ప్రజల జీవనవిధానం మెరుగుపడి, ఆర్థికంగా అభివద్ధితో సంతోషంగా ఉండాలన్నది ఆశయంతో జీఎస్టీ స్లాబులను - మిగతా3లో



## తమిళనాడులో కొత్త రాజకీయ పార్టీ

- ఈసీకి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు
- తమిళనాడులో కొత్తగా ఏర్పాటైన రాజకీయ పార్టీ
- రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని హైకోర్టులో పిటిషన్
- 2026 ఎన్నికల్లోపు ఉమ్మడి గుర్తు కోసమే ఈ ప్రయత్నం
- విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు
- ఆరు వారాల్లోగా వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఈసీకి స్పష్టం
- తమిళనాడు సీఈఓ నుంచి నివేదిక కోసం ఎదురుచూస్తున్నామన్న ఈసీ

## అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే డామినేషన్

- ఏపీ కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి
- మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి
- చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారు
- ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్



**ఆస్ట్రేలియా**

ఆంధ్రప్రదేశ్ కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్ లో ఏపీ ఎన్ఆర్ టి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఏ దేశానికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఈ ప్రపంచంలో తెలుగు వాళ్ళు లేని దేశం ఏదీ లేదు. అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే డామినేషన్. నేను ఎయిర్ పోర్ట్ దగ్గర నుంచి చూస్తున్నాను. ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా ఒక ఆఫీసర్ ను ఇవ్వడం జరిగింది. మా ప్రధాని గారికి కూడా ఇంతగా స్వాగతం ఉండదని అతను అంటున్నాడు. మీ జోషే వేరు. మీ మాస్ జాతర సూపర్. తెలుగుజాతికి గుర్తింపు తీసుకువచ్చిన - మిగతా3లో







# అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే డామినేషన్.

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు. తెలుగు వాడి పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. ఆనాడు మన ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేస్తే ఢిల్లీనే గడగడలాడించి తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఏ ఆశయాలతో తెలుగుదేశాన్ని స్థాపించారో అక్కడి నుంచి జన నాయకుడు, మన నాయకుడు చంద్రబాబునాయుడు గారు ముందుకు తీసుకెళ్లారు. చంద్రబాబునాయుడు గారు తెలుగువాడి సత్తాను ప్రపంచానికే పరిచయం చేశారు. 1995లో పెద్దఎత్తున సంస్కరణలు తీసుకువచ్చి ఐటీ విద్యను దగ్గర చేశారు. కంప్యూటర్ అన్నం పెడుతుందా అని ఆనాడు చాలా మంది ఎగతాళి చేశారు. ఫ్లైఓవర్లు కడితే అభివద్ధి జరిగినట్లా, ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల ఏం జరుగుతుందని ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు వారి నోటి నుంచి మాట రావడం లేదు. ఆయన వయస్సు 75 అయినా ఇప్పటికీ 25 ఏళ్ల కుర్రాడిలా పరిగెడతారు. ఆయన మంత్రివర్గంలో చాలా మంది యువకులం ఉన్నాం. ఇప్పటికీ ఆయన స్పీడ్ ను మేం అందుకోలేకపోతున్నాం. ఆయన క్వాంటం కంప్యూటింగ్ అంటే నాకే అర్థం కాలేదు. నేను చాట్ జీపీటీలో వెతికాను. అందుకే ఆయనను విజనరీ అంటాం. ఇంకొకరిని ప్రిజనరీ అంటాం. అర్థం అయిందా రాజా! అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐ లు నాన్ రెసిడెంట్ ఇండియన్స్ అంటారు. నేను మాత్రం మిమ్మల్ని ఎంఆర్ఐ లు అంటాను. ఎంఆర్ఐ లు అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. గత 16 నెలలుగా మీరు చూస్తే.. ఏ రాష్ట్రానికి రాని విధంగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఒక్క ఏపీకి వచ్చాయి. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ నినాదం. అనంతపూర్ ను ఒక ఆటోమోటివ్ హబ్ గా, ఉత్తర అనంతపూర్, కర్నూలును రెన్యూవబుల్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. లైమ్ స్టోన్ ఉన్న దగ్గర సిమెంట్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. చిత్తూరు, కడపను ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ హబ్ గా మారుస్తాం.




నెల్లూరుకు రిఫైనరీని కూడా తీసుకురాబోతున్నాం. ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, కష్ణా, గుంటూరు జిల్లాలను క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీగా, ఉభయ గోదావరి జిల్లాలను ఢిఫెన్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కష్టపడుతున్నాం. కర్నూలుకు డ్రోన్ సిటీని ఇప్పటికే ప్రకటించాం. పనులు కూడా మొదలుపెడుతున్నాం. ఉత్తరాంధ్రను మెడికల్ డివైజ్ మ్యానుఫాక్చరింగ్, ఫార్మా హబ్ తో పాటు స్టీల్ సిటీగా, ఇప్పుడు ఏకంగా డేటా సిటీగా తీర్చిదిద్దుతోంది మీ ప్రజా ప్రభుత్వం. కేంద్ర సహకారంతో కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ.. ఇలా అనేక కార్యక్రమాలు మనం చేయగలుగుతున్నాం. వాస్తవంగా గూగుల్ సిటీ కూడా మనకు వచ్చిందంటే దానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వ సహకారం. గూగుల్ ను ఏపీకి రావాలని నేను కోరినప్పుడు కేంద్రంలో కొన్ని చట్టాల్లో సవరణలు చేయాలని చెప్పారు. అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోదీతో మాట్లాడారు. అప్పుడు ప్రధాని స్వయంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గారితో మాట్లాడి చట్టాలను సవరించే పరిస్థితి. ఆర్సెల్లర్ మిట్టల్ ప్రాజెక్ట్ విషయంలోనూ ఇదేవిధంగా జరిగింది. ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అనకాపల్లికి వచ్చింది. ఈ కార్యక్రమంలో సిడ్నీలో భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్.జానకీ రామన్, ఏపీ ఎన్ఆర్ టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్ తో పాటు వెంకటేష్ ఎనికేపాటి, కిషోర్ బలుసు, విజయ్ చెన్నుపాటి, నవీన్ కుమార్ నెలవల్లి, విశ్వనాథ్ దాసరి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీని ఏఐకి చిరునామాగా మారుద్దాం

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సీఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్లు, బ్రేకవుట్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. అంశాల వారీగా చేపట్టే ఈ సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్స్, ఆరోగ్య రంగం, ఇన్నోవేషన్, ఆర్ అండీ, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ లాంటి అంశాలపై సదస్సులో చర్చించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, చైన్ లింకేజ్‌తో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ లాంటి అంశాలపై చర్చించాలన్నారు. లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలు లాంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్‌లో విలువ జోడింపు, స్వచ్ఛ ఆంధ్రా, సర్క్యులర్ ఎకానమీ, పీ4 లాంటి అంశాలపై కూడా చర్చించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకం అవుతాయని, ప్రస్తుతం ఏపీలో అమలు చేస్తోన్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయని సీఎం అన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందన్నారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అప్పుడే సంపద సష్టికి ఆస్కారం కలుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల నైపుణ్యం నిరంతర ప్రక్రియగా ముందుకుసాగాలని అన్నారు. మానవ వనరులే మనకు ఉన్న అతిపెద్ద మూలధనం అని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వీటన్నిటిపైనా భాగస్వామ్య సదస్సులో చర్చ జరగాలని సీఎం పేర్కొన్నారు. విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోం స్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యా సంస్థలు కూడా హాజరయ్యేలా చూడాలని అన్నారు. దేశ ప్రయోజనాలు ఆశించి అంతర్జాతీయస్థాయి కార్యక్రమంగా ఈ భాగస్వామ్య సదస్సును ఏపీ నిర్వహిస్తుందని సీఎం స్పష్టం చేశారు. సదస్సులో చర్చించాల్సిన వివిధ అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లాంటి కార్యక్రమాలు కూడా అనుసంధానించాలని ముఖ్యమంత్రి అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఏఐ తరహాలో ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. భాగస్వామ్య సదస్సులో ఏపీలో వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రజంటేషన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లు, అమరావతి బ్లూ గ్రీన్ కేపిటల్, వాటర్ సెక్యూరిటీ, ఫ్యూచరిస్టిక్ వర్క్ ఫోర్స్, సుపరిపాలనలో టెక్నాలజీ అనుసంధానం లాంటి అంశాలను ప్రస్తావించాలని పేర్కొన్నారు. 21వ శతాబ్దం భారత్‌దే అన్న విధానంలో ప్రజంటేషన్ ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

# ఎంఐఎం తొలి జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు చాన్స్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల రాజకీయాలు వేగంగా మారుతున్న తరుణంలో, అసదు ద్దీన్ ఓవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఆదివారం నాడు 25 మంది అభ్యర్థులతో తన తొలి జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు స్థానం కల్పించడం ఆసక్తికరంగా మారింది. ఎక్కువగా ముస్లిం ఓటు బ్యాంకుపై ఆధారపడే పార్టీగా పేరున్న ఎంఐఎం, ఈసారి భిన్నమైన పంథాను ఎంచుకుంది. తమ పార్టీ అభ్యర్థుల జాబితాను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. రాష్ట్రంలోని బలహీన, అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తామని ఈ సందర్భంగా పార్టీ స్పష్టం చేసింది. గత ఎన్నికల్లో సీమాంచల్ ప్రాంతంలో మంచి ఫలితాలు సాధించిన ఎంఐఎం, ఈసారి తన ప్రభావాన్ని మరింత విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. విడుదలైన జాబితా ప్రకారం, ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్ అమౌర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. ఇక హిందూ అభ్యర్థులైన రాణా రంజిత్ సింగ్‌కు ఢాకా స్థానం, మనోజ్ కుమార్ దాస్‌కు సికంద్రా స్థానం కేటాయించారు. వీరితో పాటు జోకిహాత్ నుంచి ముర్షిద్ ఆలం, బహదూర్‌గంజ్ నుంచి తౌసిఫ్ ఆలం, కిషన్‌గంజ్ నుంచి షమ్స్ ఆగాజ్ వంటి కీలక నేతలకు కూడా టికెట్లు దక్కాయి. ఈ ఎన్నికల్లో ఎంఐఎం ఒంటరిగా కాకుండా, ఆజాద్ సమాజ్ పార్టీ మరియు జనతా పార్టీలతో



కలిసి కూటమిగా పోటీ చేస్తోంది. దళితులు, మైనారిటీలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం తమ కూటమి పోరాడుతుందని ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్ తెలిపారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్నాయి. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది.

## 'లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధం.. ఎక్కడికి రమ్మన్నా వస్తా'

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం కోసం చేసే ఐవిఆర్ఎస్ కాల్స్ ను నకిలీ మద్యం కోసం టీడీపీ వాడుతుంది. నకిలీ మద్యం ఎక్కడ తయారయింది... ఎక్కడకు సరఫరా అయిందో ఎందుకు ఎంక్వరీ చేయడం లేదు.డైవర్షన్ కోసం చంద్రబాబు ప్రభుత్వం మాపై విమర్శలు చేస్తుంది. అద్దేపల్లి జనార్ధన్‌కు రెడ్ కార్పెట్ వేసింది టీడీపీ ప్రభుత్వమే. అ?ద్దేపల్లి జనార్ధన్, టీడీపీ కుమ్మక్కయ్యాయి. ఏ విచారణకైనా సిద్ధమని చెప్పినా ప్రభుత్వం నంచి స్పందనలేదు. జైలుకు పంపించి రాక్షసానందం పొందడం బాబుకు అలవాటు. దమ్ముంటే నాకు లై డిటెక్టర్ టెస్ట్ చేయండి. ప్రభుత్వం ఎక్కడికి రమ్మన్నా.. వస్తా. ఏపీలో మంచినీటి ్రకుళాయిల కన్నా.. బెల్ట్ షాపులే ఎక్కువ. నారా వారి సారా పాలనను డోర్ డెలివరీ చేస్తున్నారు' అని మండిపడ్డారు.

## జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరం

-మొదటిపేజీ తరువాయి

గణనీయంగా తగ్గించాయన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలలో నష్టం వచ్చినప్పటికీ, ప్రజలలో కొనుగోలు శక్తి ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణల కనరణంగా మనం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులైనా పాలు నుండి వాహనాలు, రైతులు సాగుకు వినియోగించే వస్తువులు, టాక్టర్లు వంటి యంత్ర పరికరాలు, భారీ వాహనాలు లక్షల రూపాయలలో తగ్గాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ముడిసరుకులు ధరలు తగ్గి, వస్తువులు తయారీ తగ్గడంతో మన దేశ ఉత్పత్తులు తక్కువధరలకే నాణ్యమైన వస్తువులు లభించడంతో ప్రపంచ స్థాయిలో మన ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరిగి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత పెరుగుతాయన్నారు. ఔషదాలపై 5 శాతానికి జీఎస్టీ తగ్గించడం, కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలకు వాడే ఔషదాలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించడంతో వాటిని వినియోగించేవారి ఎంతో స్వాంతన కలుగుతుందన్నారు. అంతేకాక జీవిత, ప్రమాద, ఆరోగ్య భీమాల ప్రీమియంలపై జీఎస్టీ ని పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. వీటిని ప్రజలందరూ పూర్తిగా తెలుసుకునేలా, జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందేలా, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వాటిపై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు గత నెల రోజుల నుండి వివిధ అంశాలపై గ్రామ/వార్డ్ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై జిల్లాలోని 7 లక్షల కుటుంబాలకు ప్రతీ ఇంటికి వెళ్లి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ను ప్రజలందరూ సద్వినియోగం చేస్తుకుంటున్నారని, నెలరోజుల్లోనే షుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా అమ్మకాలు పెరిగాయన్నారు. పాత జీఎస్టీ ధరలకు వస్తువులను అమ్మే వారిని ప్రజలు ప్రశ్నించాలని, వారిపై ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు, జీఎస్టీ ఫలాలు ప్రతీ కుటుంబానికి అందాలన్న లక్ష్యంతో నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ సంస్కరణలతో అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గడంతోపాటు ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎం. శ్రీహరి, నూజివీడు మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ లో రహేజ పెట్టుబడులు

**విశాఖపట్టణం :** విశాఖలో ఇదివరకే గూగుల్, టీసీఎస్ డేటా సెంటర్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాయి. పలు కొత్త సంస్థలు, ఐటీ కంపెనీలు నగరానికి వస్తే త్వరలోనే విశాఖ రూపురేఖలో మారనున్నాయి. ఈ క్రమంలో ప్రముఖ నిర్మాణ సంస్థ కె.రహేజా కార్పొరేషన్ విశాఖలో ఇన్వెస్ట్ చేయడానికి నిర్ణయం తీసుకుంది. విశాఖలో త్వరలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లు, ఐటీ సంస్థలకు అవసరమైన వాణిజ్య, నివాస భవనాల సముదాయాలు నిర్మించేందుకు రహేజా సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. దీని ద్వారా దాదాపు 28.65 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వస్తుందిఈ ప్రాజెక్టు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి, ఉత్పాదకత పెరుగుదలకు, అలాగే ఉద్యోగ అవకాశాలు సృష్టించడానికి వీలుంటుంది. ఈ ప్రాజెక్టు కోసం సంస్థ రూ.2,172.26 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. మధురవాడ ఐటీ హిల్ నంబరు-3లో 27.10 ఎకరాలు భూమిని ప్రాజెక్టు కోసం కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 9,681 మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయని రహేజా సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనలో పేర్కొంది.విశాఖలో గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఇటీవల ఢిల్లీలో సంస్థ ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గూగుల్ సంస్థ ఏపీలో ఏకంగా 1.33 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ ప్రాజెక్టు ప్రారంభంతో పలు ఐటీ, దాని అనుబంధ సంస్థలు నగరానికి రాబోతున్నాయి. ఈ సంస్థల ఏర్పాటుకు ఆఫీసు స్థలాలు కావాలి. ప్రస్తుతం మిలీనియం టవర్ 1, 2లో సుమారు 6 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలం టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలకు కేటాయించారు. విశాఖకు కొత్తగా రాబోతున్న కంపెనీలకు కార్యాలయ స్థలాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రహేజా సంస్థ చేపట్టే ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 28.65 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం ఆఫీసు కార్యాలయాల కోసం అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి, ఉత్పాదకత పెరుగుదలకు, అలాగే భారీ ఉద్యోగ అవకాశాలు సృష్టించడానికి దోహదపడనుంది.మొదటి దశలో 2028 నాటికి వాణిజ్య భవనాలను, నివాస సముదాయాలను 2030 నాటికి పూర్తి చేయాలని రహేజా సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పనుల కోసం రూ.663.42 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. ఫస్ట్ ఫేజ్ ప్రాజెక్టు పనులతో 9.59 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి రానుందిరెండో దశలో 2031 నాటికి వాణిజ్య భవనాలను, 2035 నాటికి నివాస సముదాయాలను పూర్తిచేసేందుకు రహేజా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. రెండో దశలో రూ.1,418.84 కోట్లు వెచ్చించనుంది. తద్వారా 19.06 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులోకి తెస్తామని సంస్థ ఏపీ ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనల్లో పేర్కొంది.

## విజయసాయిరెడ్డి యాక్టివ్ పాలిటిక్స్...

**నెల్లూరు :** మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. రాజకీయాలకు సన్యాసం చెప్పి తాను వ్యవసాయం చూసుకుంటానని చెప్పిన విజయసాయిరెడ్డికి తిరిగి పాలిటిక్స్ పై మోజు పెరిగిందంటున్నారు. ఆయన తన అత్యంత సన్నిహితుడితో కలసి మాట్లాడినప్పుడు ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిసింది. అయితే వైసీపీకి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి బీజేపీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న ప్రచారం జరిగింది. కానీ సాయిరెడ్డి ఇప్పటి వరకూ ఆ పార్టీలో చేరలేదు. బీజేపీ అయినా ఆయనను కాదనుకుని ఉండాలి. లేకుంటే అది ప్రచారానికే పరిమితమయి ఉండాలి. కానీ విజయసాయిరెడ్డి ఇప్పుడు ఏ పార్టీలో చేరతారన్నది ఆసక్తికరంగా మారింది. వైసీపీలో చేరే అవకాశాలు ఎంత మాత్రం లేదు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ మద్యం కేసులో విజయసాయిరెడ్డి ఇచ్చిన లీకులు కావచ్చు. తర్వాత వైఎస్ షర్మిలతో భేటీ అవ్వడంతో జగన్ పార్టీలోకి రీఎంట్రీ అనేది జరగని పని అని అందరూ అభిప్రాయపడుతున్నారు. అందులో వైఎస్ జగన్ విషయంలో సాయిరెడ్డిని తిరిగి చేర్చుకునేది ఉండకపోవచ్చు. విజయసాయిరెడ్డి చెప్పిన తర్వాత ఏపీ మద్యం కేసులో రాజ్ కేసిరెడ్డి పేరు బయటకు రావడంతో పాటు పలు రకాల ఆరోపణలు చేయడం, జగన్ పై కోటరీ అంటూ విమర్శలు చేయడంతో విజయసాయిరెడ్డిని జగన్ పార్టీలోకి తిరిగి చేర్చుకునే అవకాశాలుండకపోవచ్చు. ఇక విజయసాయిరెడ్డి టీడీపీలో చేరాలనుకున్నప్పటికీ బహుశా చంద్రబాబు నాయుడు అంగీకరించే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్ తో పాటు పార్టీపైన చేసిన విమర్శలను క్యాడర్ ఎవరూ మర్చిపోలేదు. సాయిరెడ్డిని పార్టీలో చేర్చుకుంటే క్యాడర్ నుంచే అసహనం వ్యక్తమయ్యే అవకాశముంది. ఇక ఆయనకు ఏపీలో మిగిలిన పార్టీలు ఒక రెండే రెండు. ఒకటి జనసేన రెండు కాంగ్రెస్. జనసేనలో చేరాలనుకున్నప్పటికీ అది కూడా సాయిరెడ్డికి సాధ్యం కాకపోవచ్చు. చేరినా నామమాత్రపు నేతగానే మిగిలిపోవచ్చు. ఇకపోతే మిగిలింది కాంగ్రెస్ ఒక్కటే. ఏపీలో ఏమీ లేని కాంగ్రెస్ కు వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ గా ఉండటంతో కీలకంగా మారే అవకాశముంటుంది. షర్మిలకు రాజకీయంగా వెన్నుదన్నుగా ఉంటారన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తుంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

సోమవారం, 20 అక్టోబర్ 2025


www.viswamvoice.com

# జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తి దీపావళి






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ స్టోరీ :**
ప్రతి మనిషి జీవితంలో చీకటి వెలుగులు సహజం. చీకటిని పటాపంచలు చేస్తూ,వెలుగులు తెచ్చే పండుగగానే కాకుండా విజయానికి ప్రతీకగా దీపావళి పండగ నిలుస్తుంది. మన సంస్కృతిలో ప్రతి పండుగకు అర్థం పరమార్థం ఉంటాయి. పురాణ పరంగానే కాకుండా శాస్త్రీయత జోడించి పండుగలను మనపూర్వీకులు మనకు అందించారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి దీపావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించడంతో అతడి పీడ వదిలిన ఆనందంలో ఆ మరుసటి రోజు ప్రజలు ఆనందంతో చేసుకునే పండగ దీపావళి అని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి చేరుకున్న ఆనందంలో ప్రజలు ఆనందోత్సవాల మధ్య చేసుకున్న పండగ దీపావళి అని కూడా పురాణం కథనం ఉంది. మొత్తం మీద విజయానికి నిదర్శనంగా దీపావళిని చెబుతారు. దీపాల వరుస దీపావళిగా విశ్లేషిస్తారు. దీప మాలికల శోభతో వెలుగొందే గృహాలు, షాపులు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల తళతళ, పిండివంటల ఘుమఘుమలు, చిన్నపిల్లలా దివిటీల సందడి, టపాసుల చప్పుళ్ళు వెరసి ఈ దివ్య దీపావళిలో కనిపించే సోయగాలు. ఈ పండుగ ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్దశినాడు నరకాసుర జరగడంతో నరక చతుర్దశిగా నరక చతుర్దశిగా జరుపుకుంటారు. అమర్నాడు వచ్చే అమావాస్య రోజున దీపావళి చేసుకుంటాం. దీపాలను వెలిగించి, బాణాసంచా కాలుస్తాం. పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా దీపాన్ని భావిస్తారు. ఆశ్వీయుజ అమావాస్య మొదలుకుని కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో మట్టి ప్రమిదలలొ దీపాలను వెలిగిస్తారు. కార్తిక మాసంలో వేకువఝామున దీపాలను నదులలో, చెరువులలో, సరస్సులలో వదిలిపెట్టడం చూస్తుంటాం. సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు. ఈవిధంగా కార్తిక శోభకు దీపావళి వేదిక అని చెప్పవచ్చు. ఇక దీపావళి శరదృతువులో రావడం విశేషం. మనోనిశ్చల తకు, సుఖశాంతులకు అనువైన కాలంగా చెబుతారు. దీపాలపండుగ అయిన దీపావళి రోజున మహాలక్ష్మీ పూజ చేసుకోవడం కూడా ఆనవాయితీగా వస్తోంది. దీనికి కూడా పురాణ కథ ఉంది. శ్రీ మహాలక్ష్మీదేవిని త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు వారి అభీష్టాలకు అనుగుణంగా ప్రసన్నం అవుతుంది. మహర్షులకు మోక్షలక్ష్మీ రూపంగా, విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మీగా, విద్యార్థులు ఆరాధిస్తే విద్యాలక్ష్మీగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మీగా, వారి సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ఉంటుంది. అందుకే దీపావళి రోజున శ్రీ మహాలక్ష్మిని పూజించేవారికి సర్వసంపదలు సిద్ధిస్తాయని విశ్వాసం. ముఖ్యంగా ఉత్తరాదిన ఈ సంప్రదాయం ఉంది. మన ప్రాంతంలో నివసించే మార్వాడీలు, రాజస్తానీలు, గురజాటీలు, బెంగాలీలు తదితరులు దీపావళి రాత్రివేళ లక్ష్మీపూజ చేసి, జాగారం చేస్తారు. బంధు మిత్రులను ఈ వేడుకకు ఆవ్హానించి, స్వీట్స్ అందిస్తారు.?



# పక్కదారి పడుతున్న దీపం కుండ




- వ్యాపార కార్యకలాపాలకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు
- కళ్ళెదుట కనబడుతున్నా కళ్ళు మూసుకుంటున్న యంత్రాంగం
- సరఫరాదారులు సిలిండర్ కు అధికంగా వసూలు చేస్తూ, బ్లాక్‌లో సరఫరా చేస్తున్నారని విమర్శలు
- ప్రమాదంగా మారకముందే మేలుకోవాలని ప్రజల హితవు




**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక ఇబ్బందులను తగ్గించి, వారికి చేయూతనివ్వాలనే ఉద్దేశంతో, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, దీపం పథకం ద్వారా పేద,మధ్య తరగతి ప్రజలు నిత్యం వినియోగించే వంట గ్యాస్ ను సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందిస్తూ సహాయ పడుతున్నప్పటికీ, గృహ అవసరాల నిమిత్తం వినియోగించవలిసిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు పక్కదారి పడుతున్నాయి. పేద, మధ్య తరగతి ప్రజలకు అందించే సబ్సిడీ వంటగ్యాస్ ను కొంతమంది వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్ లో కొనుగోలు చేసి తమ వ్యాపారాలకు వినియోగిస్తున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం లో రహదారిని అనుకుని ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లు, టీ పాయింట్, బిరియాని సెంటర్లు ముమ్మరంగా నడుపుతుండగా ఏ హొటల్లో, పాయింట్ లలో చూసినా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లే దర్శనమిస్తున్నాయి. నిబంధనలు తుంగలో తొక్కుతూ, నిర్భయంగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వ్యాపారులు వాడుతున్నప్పటికీ పట్టించుకునే నాథుడే లేడు. కళ్లెదుటే గ్యాస్ సిలిండర్ల అక్రమ దందా జోరుగా సాగుతున్న పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తూ మామూళ్ల మత్తులో మునిగిపోయారనే విమర్శలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. కమర్షియల్ సిలిండర్ల గ్యాస్ ధర రూ.1700తో పోల్చి చూస్తే , డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు రూ. 900 తక్కువ ధరకు వస్తుండడంతోవ్యాపారులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల వైపే మొగ్గుచూపుతూ అదనంగా డొమెస్టిక్ సిలిండర్లను దాచిపెట్టుకుంటున్నారు ఇది ప్రమాదంగా మారవచ్చని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కాగా డెలివరీ ప్రధాన సరఫరాదారులుగా ఉంటూ ఒక్కో సిలిండర్ కు అవసరాన్ని బట్టి రూ.200 నుంచి రూ.400 ల వరకు అదనంగా తీసుకుని సిలిండర్ ఇస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వ్యాపార అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు విచ్చలవిడిగా వినియోగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూడక పోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు పక్కదారి పట్టకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# రాజమండ్రిలో జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు..

## దారా యేసురత్నం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు రాజమండ్రిలో ఘనంగా నిర్వహించారు. రాజమండ్రి దేవిచౌక్ లోని రత్నం ఆర్గనైజేషన్ కార్యాలయం వద్ద కాకినాడ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు దారా యేసురత్నం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యేసురత్నం మాట్లాడుతూ తమ ప్రియతమ నేత, జంగంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు, నా ఆరాధ్య దైవం జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లతో కలిసి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మెట్ట ప్రాంతానికి సాగు, త్రాగునీరు అందించిన అపర భగీరథుడు అని కొనియాడారు. ఆయన శిష్యుడిగా తాను కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. బడుగు, బలహీనవర్గాల, ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు. తమ గురువు జ్యోతుల నెహ్రూ కు మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎస్సీ ఎస్టీ వాడలలో సమస్యలు పరిష్కారానికి, వారి అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ టిడిపి కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ దారా ఏసురత్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టిన రోజు వేడుకలు జరపడం అభినందనీయమని అన్నారు.ఈసందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు ఎంపీడీ కృపావరం, సిద్ధ గిరి, ముప్పిడి రాజు, చిడిపి వీర్రాజు, ఇసుక పట్ల రాజేష్, మహమ్మద్ గౌస్ భాష , కుంచే దానవాయిబాబు, అర్దాల కుమార్ బాబు, పులిదిండి ఆనంద్ కుమార్, జంగం సుబ్బారావు, మార్కు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య రహితంగా, క్షేమంగా దీపావళి పండుగ చేసుకోవాలి

## ఆదిత్య ఎన్ఎస్.ఎస్. వాలంటీర్లచే పర్యావరణ రక్షిత, స్నేహ, సంక్షేమ దీపావళి ర్యాలీ!




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక వెంకటేశ్వర మార్కెట్ దగ్గరనున్న బిజినెస్ స్కూల్లో ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు దీపావళి పండుగ ఉత్సవాన్ని పర్యావరణాన్ని కాపాడుతూ,కాలుష్య రహితంగా అందరి క్షేమంతో టపాసులు కాల్చి ఉత్సవాన్ని జరుపుకోవాలని, సమావేశం చేసి,ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో తాడితోట వరకు,ఒక ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిత్య బిజినెస్ స్కూల్‌తో పాటు ఆదిత్య డిగ్రీ కళాశాల మహిళా డిగ్రీ కళాశాల యానిమేషన్ కళాశాల, ఎంబీఏ, ఎంసీఏ,పీ.జీ కళాశాల లకు చెందిన 80 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.1)రెడ్ లైట్ నాట్ పొల్యూషన్", 2)నూలు వస్త్రాలు ధరించండి! ప్రమాదాలను నివారించండి!,3)వెన్నెల మతాబుల దీపావళి!, వన్నెల భవితను కాపాడాలి!,4) టపాసులు జాగ్రత్తగా కాల్చండి!, విలువైన జీవితాన్ని కాపాడుకోండి,5) ప్రమాదకర టపాసులు వద్దు! పదిలమైన జీవితం ముద్దు!,6) క్షేమంగా ఉండండి! జాగ్రత్తగా టపాసులు కాల్చండి!, స్టే సేఫ్ బి వేర్ ఆఫ్ క్రాకర్స్, స్ప్రెడ్ లైట్ నాట్ పొల్యూషన్, సెలబ్రేట్ యాన్ ఇ ఖో ఫ్రెండ్లీ అండ్ సేఫ్ దివాలి, లైట్ అప్ లైవ్స్-నాట్ యాక్సిడెంట్స్, హేవ్ ఎ సేఫ్ దివాళి,వంటి అనేక ఆంగ్ల తెలుగు నినాదాలతో ఈ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమం రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో డాక్టర్ జివిఎస్ నాగేశ్వరరావు ప్రేరణతో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి.వి.ఎస్.నాగేశ్వరరావు, డాక్టర్ బి.హెచ్.వి.రమాదేవి, పోలుకొండ సాయి, ఆకుల శిరీష తదితరుల నిర్వహణలో జరిగింది. ఆదిత్య కళాశాలల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ప్రజల సంక్షేమం కోసం అన్ని విషయాలలో తగు శ్రద్ధ తీసుకుని ఎప్పుడూ ఏదో ఒక వినూత్న కార్యక్రమం చేపడతారని, సదా సమాజ సేవలో నిరంతరం మమేకమవుతారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. సభలో కూడా, టపాసులు కాల్చే విషయంలో తగు జాగ్రత్తలు, వేసుకునే దుస్తుల విషయంలోనూ కొన్ని సూచనలు తెలియజేయడం, విద్యార్థులకు టపాసులు కాల్చే విషయంలో తగు జాగ్రత్తలు ఎన్ఎస్ఎస్ మరియు రెడ్ క్రాస్ వాలంటీర్లు కలిసి అవగాహన కల్పించడం జరిగిందని బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డి.రామకృష్ణ తెలియజేశారు. విద్యార్థులకు చెబితే వారి పరిసర ప్రాంతాల్లో ఉన్న వారందరికీ జాగ్రత్తలు చెప్పినట్లు అవుతుందనే సుహృద్భావంతో ఈ సమావేశం ర్యాలీ జరిపామని ఆయన తెలిపారు.

విశ్వంవాయిస్
VISWAMVOICE TELUGU DAILY

# ఎడిటర్ వాయిస్

## తీరని మానసిక ఆరోగ్య సంక్షోభం

కోచింగ్ సెంటర్ల హబ్‌గా పేరు పొందిన రాజస్థాన్‌లోని కోటలో విద్యార్థులు తరచుగా ఆత్మహత్యలకు పాల్పడుతుండడం సంచలనం కలిగిస్తున్న సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్ లోని షాజహాన్‌పూర్‌లో యువదంపతులు తమ నాలుగునెలల పసివాడికి విషం ఇచ్చి తరువాత ఆత్మహత్య చేసుకోవడం హృదయ విదారక సంఘటన. వారి సూసైడ్ నోట్‌లో తమ ఇల్లు, కారు అమ్మి అప్పులు తీర్చాలని రాశారు. ఈ వైపరీత్యాలను వ్యక్తిగతంగా పరిశీలిస్తే ఈ విషాదాంతాలు దేశంలోని సంక్షోభాన్ని తెరపైకి తీసుకొస్తాయి. ఈ భయంకరమైన జాతీయ మానసిక ఆరోగ్య సంక్షోభం గ్రామాలు, నగరాలు, పాఠశాల తరగతులు, బోర్డు రూమ్స్, పొలాలు, ఇళ్ల వరకు వ్యాపించింది. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో యాక్సిడెంటల్ డెత్స్, సూసైడ్స్ ఇన్ ఇండియా (ఎడిఎస్ఐ) 2023 నివేదిక ప్రకారం దేశంలో 1,71,418 ఆత్మహత్యలు సంభవించాయి. తెలంగాణ ఉద్యోగాలు అంతకు ముందటి సంవత్సరం కన్నా 0.38 శాతం ఎక్కువ పెరిగాయి. అండమాన్, నికోబార్‌దీవులు, సిక్కిం, కేరళలలో ఆత్మహత్యల సంఖ్య ఎక్కువగా ఉండగా, మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్, కర్ణాటక, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో 40 శాతం కన్నా ఎక్కువగా ఆత్మహత్యల మరణాలు సంభవించాయి. గ్రామీణ భారతం కన్నా నగరాల్లో ఆత్మహత్యలు ఎక్కువగా కొనసాగుతున్నాయి. ఇది నగరజీవితంలో ఒత్తిళ్లను ప్రతిబింబిస్తోంది. ఆత్మహత్యలకు బలైన వారిలో 72.8% పురుషులు ఉండటం లింగ ఆధారిత ఆర్థిక, సామాజిక ఒత్తిడిని వెల్లడిస్తుంది. ఆత్మహత్యల్లో 31.9% కుటుంబ సమస్యలే కారణం అవుతుండగా, రోగాల బారినపడి అస్వస్థులు కావడం వల్ల 19%, మాదకద్రవ్యాలకు (డ్రగ్స్) బానిసై 7% మంది, ప్రేమ సంబంధాలు, వివాహాల సమస్యలతో 10% మంది ఆత్మహత్యలకు పాల్పడినట్టు తెలుస్తోంది. 2023 లో సంభవించిన మొత్తం ఆత్మహత్యల్లో దాదాపు 6.3% అంటే 10,786 మంది రైతుల ఆత్మహత్యలే. వీటిలో ఎక్కువగా మహారాష్ట్ర, కర్ణాటకల్లోనే రైతుల ఆత్మహత్యలు జరిగాయి. 2014 నుంచి ఈ వ్యవసాయ సంక్షోభం తీవ్రంగా ఉండడంతో 1,00,000 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 1995 2015 మధ్య దాదాపు 2,96,000 కేసులు అప్పుల పాలవ్వడం, పంటలు దెబ్బతినడం, మార్కెట్ షాక్, వ్యవస్థాపరమైన నిర్లక్ష్యం వల్లనే సంభవించాయి. ఇళ్ల యజమానులు, సంరక్షకుల మరణాల సంగతి కూడా బయటపడకపోయినా పరిస్థితి అదే విధంగా ఉంటుంది. ముఖ్యంగా మహిళలు ఎక్కువ మనస్తాపానికి, వైవాహిక సమస్యలకు, గృహహింసకు గురవుతున్నారు. ఈ సమస్యలు అధికారిక గణాంకాల్లో ఇవి స్పష్టం కావడం లేదు. ఈ నేపథ్యంలోనే మనలో ఒకరికి ఒక సామాన్య ఉదయం అకస్మాత్తుగా మనుగడ బరువు భరించలేనంతగా అనిపించింది. అనారోగ్యం లేదా అలసట వల్ల కాదు. కానీ ప్రతి చిన్న పనికి తిమ్మిరి భావన అంటే అలసత్వం కనిపిస్తోంది. తమ పని పురోగతిలో ఉంది. కనిపించే సంక్షోభం లేదు. అయినప్పటికీ భరించలేనంత భారం అనిపిస్తోంది. అటువంటి నిశ్శబ్ద భయాందోళన క్షణంలో ఎవరితోనో మాట్లాడడం కన్నా ఆర్టిఫిషియల్ ఇంటెలెజెన్స్ ప్లాట్‌ఫారమ్‌ను చేరువకావడం సురక్షితం అనిపిస్తోంది. మనుషులకు చేరువ అవడం కన్నా టెక్నాలజీ ఎందుకు అందుబాటులో ఉంది? అది ఒక బాధాకరమైన సత్యం లెక్కలేనంతమంది భారతీయులు ఆల్గోరిథమ్స్‌ను నమ్ముతున్నారు ఎందుకంటే వారికి వేరే ఎవరూ లేరు. ఇది సాంకేతిక వైఫల్యం కాదు, మానవ వైఫల్యం. దాదాపు 230 మిలియన్ మంది భారతీయులు మానసిక రుగ్మతలతో అల్లాడుతున్నారు. ఆధ్యాత్మిక పుస్తకాలు మానసిక కుంగుబాటు, ఆందోళననుంచి మానసిక రుగ్మత, డ్రగ్స్‌కు బానిసవ్వడం వరకు పట్టిపీడిస్తున్నాయి. ప్రతి ఐదుగురిలో నలుగురు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నా సామాజిక కళంకం, తలకు మించిన ఖర్చు, వైద్య నిపుణుల తీవ్ర కొరత కారణంగా అధికారిక లేదా వృత్తిపరమైన సంరక్షణ ఉండడం లేదు. ఈ విధంగా వ్యక్తి తన జీవిత కాలంలో కుంగుబాటుకు గురయ్యే పరిస్థితి 10.6% వరకు ఉండగా, నిర్దిష్ట చికిత్సల మధ్య అంతరం అంటే చికిత్స సరిగ్గా అందని సమయాలు 70% నుంచి 92% వరకు ఉంటోంది. ఆత్మహత్యల అధికారిక గణాంకాలు స్థిరంగా ఉంటున్నట్టు కనిపిస్తున్నా, ప్రతి లక్షమందిలో 16.3% ఆత్మహత్యల మరణాలు భారతదేశ అత్యధిక మానసిక ఆరోగ్య భారాన్ని తెలియజేస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వెల్లడించింది. ఈ సంఖ్యల వెనుక యువ యూనివర్శిటీ విద్యార్థిని తాను జీవించడానికి అనర్హురాలునంటూ సూసైడ్ నోట్‌రాసి బ్రిడ్జిపైనుంచి కిందకు దూకేయడం వంటి నిశ్శబ్ద నిరాశామయమైన గాథలున్నాయి. అనర్హురాలిని లేదా అనర్హుడను అన్న మాట హాస్టళ్లు, ఆఫీసుల్లో ఆత్మహత్యల నోట్‌ల్లో ప్రతిధ్వనించడం నిశ్శబ్ద నిరాశామయ పరిస్థితిని ప్రతిబింబిస్తోంది. భారత మానసిక ఆరోగ్య వ్యవస్థలో అప్రమత్తత అవసరం. ప్రతి లక్షమంది జనాభాకు ముగ్గురు సైకియాట్రిస్టులు తప్పనిసరి కాగా, కనీసం 1.7 మంది సైకియాట్రిస్టులైనా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తుండగా, భారత్‌లో కేవలం 0.75 మంది మాత్రమే సైకియాట్రిస్టులు ఉండడం చూస్తే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో తెలుస్తుంది. అలాగే నర్సులు, సైకాలజిస్టులు, సోషల్ వర్కర్లు కూడా చాలా తక్కువగా ఉంటున్నారు. కాలేజీలు, స్కూళ్లలో వేలాదిమంది విద్యార్థులకు 'కౌన్సెలింగ్' ఇవ్వడానికి పార్ట్‌టైమ్ టీచర్ అరుదుగా ఉంటుంటారు. యూనివర్శిటీలు, కోచింగ్ హబ్‌ల్లో కౌన్సెలింగ్ ఇచ్చేవారు నామమాత్రం. వారిని నియమించడానికి సరిగ్గా నిధులు కూడా ఉండవు. కాగితం మీద మాత్రం, చట్టాలు చాలా ప్రగతిదాయకంగా ఉంటాయి. ఆత్మహత్యల నేరరహితానికి, మానసిక ఆరోగ్యం హామీ ఇవ్వడానికి 2017 లో మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ అమలులోకి తెచ్చినా ఆత్మహత్యల మరణాలను 10% వరకైనా తగ్గించాలని 2022 లో నేషనల్ సూసైడ్ ప్రివెన్షన్ స్ట్రాటజీ లక్షంగా పెట్టుకున్నప్పటికీ ఆత్మహత్యలు పెరుగుతూనే ఉన్నాయి. పాఠశాలల ఆధారంగా సైకొలాజికల్ సపోర్టు స్కీమ్ 'మనోదర్పణ్' అమలులోకి తెచ్చినప్పటికీ చాలా అచేతనంగా మిగిలిపోయింది. ఇవికాక 47 పోస్ట్‌గ్రాడ్యుయేట్ సైకియాట్రీ విభాగాలు, 25 ఎక్స్‌సెలెన్స్ (శ్రేష్ఠత) సెంటర్లు మంజూరైనా, సిబ్బంది నియామకం, వేతనాల చెల్లింపు, శిక్షణ సమస్యల అంతరాలు అలాగే కొనసాగుతున్నాయి. మానసిక ఆరోగ్యానికి ప్రత్యేకించి రూ. 270 కోట్ల బడ్జెట్ కేటాయించినా, అధిక శాతం ఏమాత్రం ఖర్చు కాకుండా ఉండిపోయింది. విధానాలు శుష్క వాగ్దానాలుగా మిగిలిపోయాయి. ఈ రోజు కొన్ని కోట్లమంది భారతీయులు చాట్‌జిపిటి వంటి కృత్రిమమేధ (ఎఐ) సాధనాల వినియోగంలో నిమగ్నమవుతున్నారు. ఇది నమ్మకం వల్ల కాదు ఒంటరితనం వల్లనే.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# సముద్రతీరంలో సాంకేతిక అద్భుతం

కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రపంచాన్ని చాలా వేగంగా మారుస్తోంది. మనిషిలా ఆలోచించి నేర్చుకోవడమే కాదు.. మనిషిలానే తర్కించడం, సామర్థ్యం పెంచుకోవడం వంటి ఎన్నో ప్రత్యేకతలు కలిగి ఉంది. అలుపు, విరామం అన్నది లేకుండా పనిచేసే ఈ సాంకేతిక పరిజ్ఞానం మనిషి సృష్టించిన మరో అద్భుతం. ఈ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడంలో, వినియోగంలో భారతదేశం కూడా దూసుకెళుతోంది. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు వినియోగం అన్ని రంగాల్లోనూ తప్పనిసరి అవసరంగా మారిపోయింది. ఇప్పటికే దేశంలోని కీలక రంగాల్లో దాదాపు 48 శాతం పని కృత్రిమ మేధతోనే నిర్వహిస్తున్నారు. ఇది 55 శాతానికి పెరుగుతుందని అంచనా. చాలా రంగాలు 75 శాతం పైగా కార్యకలాపాలు ఏఐ సాయంతోనే నిర్వహిస్తున్నారని సమాచార సాంకేతిక నిపుణులు అంచనా వేస్తున్నారు. కృత్రిమ మేధస్సు వినియోగంలో ప్రస్తుతం భారతదేశం అభివృద్ధి చెందుతున్న దశలో ఉంది. అనేక రంగాలు ఇప్పుడిప్పుడే ఏఐ సామర్థ్యాన్ని వినియోగించుకునే మార్గాలను అన్వేషించడం ప్రారంభించాయి. రోబోటిక్స్, మెషిన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ప్లాట్‌ఫారాలు రోజురోజుకూ వేగంగా అభి వృద్ధి చెందుతున్నాయి. పెరుగుతున్న వినియోగం.. అవగాహన ఓ పక్క ఆరోగ్య సంరక్షణ, విద్య, బ్యాంకింగ్, వ్యవసాయంతో సహా అనేక పరిశ్రమలలో ఏఐ ఉపయోగిస్తుంటే ప్రపంచం నేడు నాలుగో పారిశ్రామిక విప్లవ దశలో ప్రవేశించింది. ఈ దశకు వెన్నుదన్నుగా నిలవడంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోంది. విశాఖ ఈ సాంకేతిక విజ్ఞాన వికాసానికి వేదికై కృత్రిమ మేధస్సుకు పట్టం కట్టే విశాఖపట్నం ఇప్పుడు ప్రపంచ యవనికపై ఓ ప్రముఖ పాత్ర పోషించనుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం, ఈ సాంకేతిక విప్ల వానికి ప్రధాన కేంద్రంగా ఎదగబోతోంది. గూగుల్ సంస్థ ఇక్కడ భారీ పెట్టుబడితో కృత్రిమ మేధస్సు కేంద్రాన్ని నిర్మించబోతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడితో దేశంలో ఇప్పటి వరకు వచ్చిన అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ప్రాజెక్ట్‌గా నిలబడనుంది. దీని ఫలితంగా రాష్ట్రానికి భారీ ఆర్థిక లాభాలు, సుమారు 1.88 లక్షల ఉద్యోగావకాశాలు కలుగనున్నాయి. విశాఖపట్నం కేవలం ఒక తీరప్రాంత నగరం మాత్రమే కాకుండా, గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్‌తో అనుసంధానమైన అంత ర్జాతీయ కృత్రిమ





మేధస్సు, సాంకేతిక పరిజ్ఞానం కేంద్రంగా ఎదగబోతోంది. సముద్రగర్భ సబ్‌సీ కేబుల్స్ ద్వారా సింగపూర్, మలేసియా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో ఈ కేంద్రం నేరుగా సముద్ర గర్భం నుంచి అనుసంధానించ బడుతుంది. ఇది అంతర్జాతీయ డిజిటల్ మార్కెట్లో స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ కృత్రిమ మేధస్సు కేంద్రం ద్వారా విశాఖ, సమీప ప్రాంత యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకునే, కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే విస్తృత అవకాశాలు లభిస్తాయి. కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాలు సాధించడం ద్వారా యువత ప్రపంచవ్యాప్తంగా సాంకే తిక రంగంలో పోటీ పడగలుగుతుంది. ప్రాంతీయ విద్యాసంస్థలతో భాగస్వామ్యం చేసి, వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ కేంద్రం నైపుణ్య అభివృద్ధికి దోహదపడుతుంది. చిన్న మధ్య తరహా ఐటీ సంస్థలు అదనంగా, స్థానిక అంకుర సంస్థలు కూడా కృత్రిమ మేధస్సు సేవలను ఉపయోగించి తమ వ్యాపారాలను విస్తరించుకోవచ్చు. కృత్రిమ మేధస్సు కేంద్రం ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాంకేతిక పరిజ్ఞాన రంగంలో ముందంజ వేసి, దేశ ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుంది. విశాఖపట్నం క్షేత్రంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో సృష్టించే ఉద్యోగాలు, నైపుణ్యాల అభివృద్ధి రాష్ట్ర యువతకు సుదీర్ఘ ప్రయోజనాలు కలిగిస్తాయి. సముద్ర తీర నగరం కావడంతో విశాఖ ప్రత్యేకతను సంతరించుకుంది. కేంద్ర రాష్ట్ర విధానాల వల్ల ఇప్పటికే ప్రముఖ దిగ్గజ సంస్థలు విశాఖను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్నారు. పర్యావరణహిత ఆధారంగా రూపొం దిన ఈ కేంద్రం పర్యావరణ పరిరక్షణకు కూడా ముఖ్య భాగస్వామ్యం అవుతుంది. దేశం అంతటా డిజిటల్ వృద్ధిని ప్రేరేపించడంతోపాటు, విశాఖను ప్రపంచ కృత్రిమ మేధస్సు మ్యాప్‌లో కీలక కేంద్రంగా నిలబెట్టడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. మొత్తం మీద, విశాఖలో ఏర్పడనున్న ఈ కృత్రిమ మేధస్సు కేంద్రం రాష్ట్ర యువతకు నైపుణ్య వికాసానికి వేదికగా నిలవడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తును కొత్త తీరాలకు తీసుకెళ్తుంది.

# అసమాన కలం యోధుడు

పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికించిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీపరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు. నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు. తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు. అపూర్వ త్యాగ ధనుడు.షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించాడు. తండ్రి హబీబుల్లా ఖాన్. తల్లి లాయహున్నీసా బేగం. వారి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి బిఎ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా ఉత్తీర్ణుడైనాడు. తన కుమారునిలో గాంధీ మహాత్ముని పోలికలున్నాయని భావించి హబీబుల్లాఖాన్... 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీ లాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంలో నిబద్ధతను, మొండితనాన్ని ప్రదర్శించాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. నిరంకుశ పాలన, దోపిడీ, దౌర్జన్యాలు సాగదంటూ సామాన్యుడు సమరం సాగిస్తున్న సమయమది. అది పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న కాలం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసించని గడ్డుకాలం. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుండి షోయబుల్లా ఖాన్ బయట కొచ్చాడు. సమ సమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా



ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచు కున్నాడు. చిత్తశుద్ధి, అంకితభావం, నిబద్ధత కలిగిన జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, ఆయన తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచ కాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు. కణకణ మండుతున్న నిప్పుకణికల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు ప్రచురణ అవకాశం అప్పటికే ముందుముల నర్సింగ రావు నిర్వహణ లోని రయ్యత్ పత్రిక కల్పించింది. ఆయన స్వతంత్ర భావ ప్రకటనలకు ఆ పత్రిక వేదిక అయింది. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను మూసి వేయించింది. నిజాం దౌర్జన్యాన్ని ఎదిరించడానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదను కున్నాడు షోయబుల్లా ఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. బూర్గుల రామకృష్ణారావు ఇంట్లో ఇమ్రోజ్ ఆఫీస్ ఉండేది. ఉర్దూలో ఇమ్రోజ్ అంటే ఈ రోజు. పాలక వర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. 'ఇమ్రోజ్' దిన పత్రిక తొలి సంచిక 1947 నవంబరు 17 వ తేదీన వెలువ డింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్నాడు. పదునైన విమర్శనాస్త్రాలు సంధించాడు. ఎక్కడ ఏ మూలన నిజాం ఏలుబడిలో ఆగడాలు చెలరేగుతున్నా, ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్నా వాటి గురించి నిర్భయంగా రాసేవాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు. నిజాంకు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించే వాడు. నిజాం మొండి తనానికి, రజాకార్ల ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద ముస్లిం కుటుంబాలు, యువకులేనని ఎన్నో సార్లు ఆవేదన చెందాడు. రచనల ద్వారా బహిర్గతం చేశాడు.కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావడమనేది షోయబుల్లా ఖాన్ కల. లక్ష్యం. దాని కోసం ఆత్మార్పణ కైనా సిద్ద పడ్డాడు. నడి రోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికి వేస్తామని బహిరంగం గానే హెచ్చరించాడు.1948 అగష్టు 21న.. కాచిగూడ లోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధ రాత్రి బావమరిది ఇస్మాయిల్ ఖాన్ తో కలిసి ఇంటికి బయలు దేరిన షోయబుల్లాను ఒక్కసారిగా పదిమంది దుండగులు చుట్టుముట్టి ఆయన వార్తలు రాసే కుడి అర చేతిని ముష్కరులు నిర్దాక్షిణ్యంగా నరికి వేశారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ నూ తీవ్రంగా గాయ పరిచి గానీ వదల్లేదు. నెత్తిటి మడుగులో కొట్టుమిట్టాడిన షోయబుల్లాను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా 1948 ఆగస్టు 22 న తెల్లవారు జామున షోయబ్ తుది శ్వాస విడిచాడు. నిజాం సర్కార్ షోయబ్ అంతిమ యాత్రను నిషేధించింది. అంతిమ యాత్ర పోలీసు బందూకుల మధ్య జరిగింది. గోషామహల్ మాలకుంట శ్మశాన వాటికలో ఆయన ఖననం జరిగింది.

## అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

అక్టోబర్ 19, 1952లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర డిమాండ్‌తో పొట్టి శ్రీరాములు మద్రాసులో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన దినం. 50రోజుల నిరహార దీక్ష తరువాత, మద్రాసును వదులుకొంటే ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం సాధ్యపడు తుందని ప్రధాని నెహ్రూ ప్రకటించినా, పొట్టి శ్రీరాములు అందుకు అంగీకరించ కుండా తన నిరాహార దీక్షను కొనసాగించి డిసెంబర్ 15వ తేదీన ఆత్మార్పణ చేసుకొన్న నేపథ్యం. అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరు తున్నది. మద్రాసు ప్రెసిడెన్సీలో 40 శాతం జనసంఖ్య, 58 శాతం రాష్ట్ర విస్తీర్ణం తెలుగు వారిదే. రాష్ట్ర రాజకీయాలలో తమకు పలుకుబడి లేదని, తమిళుల చేత అవహేళనకు గురౌతున్నామన్న భావన తెలుగు వారిలో మెదలైంది. 1911 లో ఆనాటి వార్తా పత్రికల వ్యాసాల ద్వారా, సంపాదకీయం ద్వారా తెలుగు ప్రజలలో ప్రత్యేక రాష్ట్ర వాంఛ మొదలైంది. 1911 చివరి నాటికి ప్రత్యేక రాష్ట్ర చర్చ ఊపందుకుంది. తెలుగు మాట్లాడే ప్రజలందరూ ఒకే రాష్ట్రంగా ఏర్పడాలనే అభిప్రాయాలు ఆంధ్రరాష్ట్ర ఉద్యమం ప్రారంభమైనప్పటి నుండి వినబడు తుండేది. హైదరాబాద్ సంస్థానం విమోచన తర్వాత సమైక్య తెలుగు రాష్ట్రం ఏర్పాటుకు అవకాశాలు పెరిగాయి. 1949 లో అయ్యదేవర కాళేశ్వరరావు విశాలాంధ్ర మహాసభ ఏర్పాటు చేశారు. 1951 లో కూడా కాంగ్రెస్ అఖిల భారత సమావేశాలలో ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు విశాలాం ధ్ర విషయాన్ని ప్రస్తావించారు.ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు.ఈ నేపథ్యంలోనే శ్రీరాములు లక్ష్య సాధన కోసం ఆమరణ దీక్ష ప్రారంభించా లని నిర్ణయించారు. "మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి" అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చా లంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడు తోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది". తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. "ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు" అని సూచించారు.

విశ్వం వాయిస్
తెలుగు-దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

సోమవారం, 20 అక్టోబర్ 2025
www.viswamvoice.com





అస్వస్థతకు గురైన వారిని పరామర్శించిన

# డిఎంహెచ్వో ఎం.దుర్గారావు దొర





**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మాచవరం-4 సచివాలయం నందు ఈ నెల 15వ తేదీ పట్టాభి రామయ్య టిఫిన్ సెంటర్ నందు మాచవరం బెల్లం కంపెనీలో పనిచేస్తున్న వర్కర్స్ కోసం అల్పాహా రంగా 18 టిఫిన్ పొట్లాలు 2 గారి, 2 ఇడ్లీ పట్టుకుని ఆరగించగా ఫుడ్ పాయి జన్ కావడంతో అస్వస్థకు గురయ్యారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర తెలిపారు అదే విధంగా అదే హోటల్ నుండి తాపీ పని చేస్తున్న వారు కూడా 8 టిఫిన్ పొట్లాలు పట్టుకుని వెళ్ళి యున్నారన్నారు. బెల్లం కంపెనీ లో పనిచే స్తున్న 13 మంది లో అదే రోజు 8 మంది ఈనెల 15వ తేదీ రాత్రి నుండి కడుపు నొప్పి తో బాధపడుతూ జిగురుగా లూజుగా వీరే చనం అయ్యి వాంతులు అవ్వడం జరిగినదన్నారు. తరువాత 16 వ తేదీన స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ వైద్యులకు చూపించుకుని ఇంటి దగ్గరే చికిత్సలు పొందారన్నారన్నారు. ఇంకా విరేచనాలు తగ్గక పోవడం తో ఈనెల 17 వ తేదీన ఏఎన్ఎం మరియు ఎంపిహెచ్ఎ ఆశా సర్వెలెన్స్‌లో విషయం తెలిసి అక్కడ ఉన్న బెల్లం కంపెనీ యజ మాని వారి ఆటోలో మెడ్ యునైటెడ్ హాస్పిటల్ కి తీసుకుని వెళ్ళి చేర్పించడం జరిగిందన్నారు తదుపరి రెండు కేసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగ ఒకరు అడ్మిట్ అయ్యు ఒకరు అవుట్ పేషంట్ ట్యాబ్లెట్స్ తీసుకుని వెళ్ళి పోయారన్నారు ఆ తరు వాత తాపీ పని వారు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డీఛార్జ్ అయిన వారు కూడా మళ్ళీ మెడ్ యునైటెడ్ హాస్పిటల్‌లో అడ్మిట్ అవ్వడం జరిగినద న్నారు ఈ విషయాన్ని సంబంధిత వైద్యులు తమ దృష్టికి తీసుకురాగా, ఫాలో అప్ రిపోర్ట్ ఫోన్ ద్వారా తెలియ జేయడం జరిగిన దన్నారు ఈనెల 18వ తేదీ ఉదయం మళ్ళీ మాచవ రం విలేజ్ లో సర్వేలన్స్ చేయుంచగా మరి కొందరు అమలాపురం హాస్పిటల్‌లో వైద్యం నిమిత్తం చేరారని అయ్యారని తె లియవచ్చినదన్నారు పంచాయతీ వారి ద్వారా శానిటేషన్ కార్యక్రమాలు, ఆరోగ్య సిబ్బంది నుండి డోర్ టూ డోర్ మోటివేషన్ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం అందరూ కోరుకుంటున్నా రని ప్రమాదం ఏమీ లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర తెలిపారు.

## సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకి సెలవు : కలెక్టర్



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 20వ తేదీ సోమవా రం దీపావళి పండుగ సెలవు దినం సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహిం చే ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక పిజిఆర్ఎస్ కార్యక్రమం ఈనెల 20వ తేదీ సోమవారం నిర్వహిం చడం లేదని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్జీదా రులు ఈ యొక్క విష యాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహక రించాలని ఆయన ప్రకట నలో కోరారు.

జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన

## ఎస్పీ రాహుల్ మీనా



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రమాదాలకు తావులేని ప్రశాంతమైన వాతావరణం మధ్యలో కుటుంబ సభ్యులందరి సమక్షంలో ఆనందభరితంగా ఈ దీపావళి పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆనందాలను, సంతోషాలను, కొత్త కాంతులను తీసుకురావాలని, అలాగే దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని తెలిపారు. చిన్న పిల్లలతో టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్త వహిస్తూ, తల్లిదండ్రులు లేదా పెద్ద వారి పర్యవేక్షణలో వారు ఉండేలా చూడాలని తెలిపారు. అధిక శబ్దం కలిగిన బాణసంచాను కాల్చే సమయంలో తోటి వారికి ఇబ్బంది కలగకుండా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, విధి నిర్వహణలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వహించాలని సూచించారు. అనధికారికంగా బాణ సంచా నిల్వలు కలిగి ఉండటం వలన ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉంది. కనుక అలాంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే సమీప పోలీసు వారికి సమాచారం అందించాలని అన్నారు. మందు గుండు సామాను, బాణసంచా విక్రయ కేంద్రాల వద్ద తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ పద్ధతులను అవలంబించాలని, దుకాణ యజమానులు నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ప్రతి ఒక్కరం బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చు. ప్రమాదాలు లేని దీపావళి జరుపుకోవడానికి ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి తెలియజేశారు.

## ప్రజల ప్రాణాలు పోతున్నరోడ్డు నిర్మించని అధికారులు

అమలాపురం మండలం పేరూరు గ్రామంలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ నగర్ నుంచి తోట్లపాలెం కలిసే రోడ్ సెన్షన్(మంజూరయ్యి) చాలా రోజులు అయింది కానీ రోడ్ వేయట్లేదు పట్టించుకోవలసిన అధికారులు దళిత గ్రామాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. సర్పంచ్ దళితుడైనప్పటికీ స్పందించుటలేదు కొద్ది రోజుల క్రితం అంబులెన్స్ కూడా వెల్లలేని పరిస్థితి దీని కారణంగా నాగ బత్తుల సుభద్రమ్మ అనే ఆమే అనారోగ్యానికి గురైతే ఎద్దుల బండిపై తీసుకొని వెల్లే లోపే ఆమె మృతి చెందారు. నేటికీ ఆ రోడ్డు అలానే ఉంది. ఇంకా ఇలాంటి పరిస్థితులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్నాయంటే.... పదవుల్లో కూర్చున్న నాయకులు,,, అధికార యంత్రాంగం ఒకసారి దళిత గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బహుజన్ సమాజ్ పార్టీఅమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు, అధికారులను, పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు.

# కోనసీమ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** దీపావళి పండుగ పర్వదిన సందర్భంగా కోనసీమ జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ హృదయ పూర్వక దీపావళి శుభాకాం క్షలు తెలిపారు. దీపావళి దివ్య కాంతులు అందరికీ శాంతి, శ్రేయస్సు మరియు ఆనందాన్ని తేవాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ చీకటి పై కాంతి, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధిం చిన విజయానికి సంకేతం గా నిలుస్తుందన్నారు జీవిత మంటేనే చీకటివెలుగుల సమాహారమని, దీపావళి నేర్పేపాఠం ఇదేనన్నారు. ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని వెలుగుల పం డుగ జిల్లా ప్రజల జీవితాల్లో వేల కాంతులు నింపాలని అభిలాషించారు. దీపావళి వెలుగులు చీకటి ఆలోచన లను నాశనం చేసి, సమా జంలోని చెడును నిర్మూ లిస్తూ, ఒకరికొకరు సహా యం చేసుకునే శక్తిని ఇంకా ఉత్సాహాన్ని ఇస్తాయన్నా రు. ఇలాంటి పండుగలు శాంతి, సౌభ్రాతృత్వం, సోదరభావం మరియు మత సామరస్యంతో నిం డిన సమాజాన్ని నిర్మించడా నికి ఎంతో స్ఫూర్తిదాయకం గా నిలుస్తాయన్నారు. దీప కాంతులతో శోభాయ మానంగా సంప్రదాయ బద్ధంగా నిర్వహించుకొనే పండగన్నారు. భారత దేశం లో చేసుకొనే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉందని మనకు జీవన శైలిని నేర్పు తుందన్నారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటామన్నా రు. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్ర త్తలు తీసుకొని దీపావళిని పర్యావరణహితంగా సంతో షంగా జరుపుకోవాలని మ రొక్కసారి కోనసీమ జిల్లా ప్రజానీకానికి జిల్లా కలెక్టర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## దీపావళి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి : మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రజలకు,కార్మికులందరికీ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. మనిషితనలోని మూర్ఖత్వాన్ని, అజ్ఞానాన్నితొలగించుకుని జ్ఞాన దీపాలను వెలుగించు కోవాలనే తాత్వికతను దీపావళి పండుగ మనకు అందిస్తుందని ఆయన ఒక సందేశంలో పేర్కొన్నారు. జీవితమంటేనే చీకటి వెలుగుల సమాహారమని, దీపావళి నేర్పే పాఠం ఇదేనని ఆయన తెలిపారు. ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని వెలుగుల పండుగ తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని వాసంశెట్టి సుభాష్ ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే ప్రజలు, కార్మికుల జీవితాల్లో వెలుగు జిలుగులు వచ్చాయని ఆయనపేర్కొన్నారు. జీవితం కష్టసుఖాల కలబోత, చీకటి వెలుగుల విరిపూత కష్టాల్లోనూ సుఖాన్ని కలగనడం ఆశాజీవుల లక్షణం. ఇదే చిమ్మ చీకట్లను వెలిగించే దివ్య దీపావళి చెబుతున్న సందేశమని సుభాష్ తెలియ జేశారు.

అమలాపురంలో

## అభివృద్ధి ఎక్కడ..



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజల "ప్రాణాలు పోతున్నా రోడ్డు నిర్మించని ""అధికారులు, పంచాయతీ పాలకవర్గం, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం పేరూరు గ్రామంలో అంబేద్కర్ నగర్ నుంచి తోట్లపాలెం కలిసే రోడ్ సెన్షన్( మంజూరయ్యి) చాలా రోజులు అయింది కానీ రోడ్ వేయట్లేదు పట్టించుకోవలసిన అధికారులు దళిత గ్రామాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. అంబులెన్స్ వెళ్లక కొద్ది రోజుల క్రితం నాగ బత్తుల సుభద్రమ్మ అనారోగ్యానికి గురైతే ఎద్దుల బండి పై రహదారి దగ్గరికి చేరుకునేలోపే ఆమె మృతి చెందారు. నేటికీ ఆ రోడ్డు అలానే ఉంది. ఇంకా ఇలాంటి పరిస్థితులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్నాయంటే.... పదవుల్లో కూర్చున్న నాయకులు,,, అధికార యంత్రాంగం,,, ఒకసారి దళిత గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ (బి ఎస్ పి)అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు అధికారులను, పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా అభిరామ్ జన్మదిన వేడుకలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదివారం రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్ జన్మదిన వేడుకలు విశాఖపట్నంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ నివాసం వద్ద శ్రీనివాస్ స్వయంగా కేక్ కట్ చేయించి, యువ నాయకులు పెందుర్తి అభిరామ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పెందుర్తి అభిరామ్‌ను పల్లా శ్రీనివాస్ సాలువాతో సత్కరించి అభినందించారు. అభిరామ్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అందాల్సిన వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయడం తగదు...

ప్రజాభిప్రాయ కోటి సంతకాల సేకరణ- కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్ పార్టీ శ్రేణులు నిరసన




**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వం వీటిని ప్రైవేటు పరంచేస్తుందని మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ, రాష్ట్ర సబ్ ఆర్డినేట్ కమిటీ చైర్మన్ తోట త్రిమూర్తులు విమర్శించారు. నిరుపేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలకు ఎంబీబీఎస్ చదువుల అవకాశం కల్పించిన ఘనత జగన్ కు దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఈ కళాశాలలను తమ తాబేదారులకు, పార్టీ పెట్టుబడిదారులకు 60 సంవత్సరాల లీజు పేరుతో కేటాయించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, శాసనమండలి సభ్యుడు తోట త్రిమూర్తులు తీవ్రంగా ఖండించారు. తోట మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నిరుపేదలకు వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చారన్నారు. ఇంజనీరింగ్ విద్యలా ప్రతి కుటుంబంలో ఒకరు ఇంజనీర్‌గా ఉద్యోగం సాధిస్తున్నట్లే, కనీసం ఒక గ్రామంలో ఐదుగురు వైద్య విద్యను అభ్యసించేలా జగన్ అవకాశం కల్పించారన్నారు. కూటమి ప్రభుత్వం ఈ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ నిరుపేదల ఆశలను గండికొడుతోందనీ దుయ్యబట్టారు. ఇది దారుణమైన చర్యని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది ప్రజల నుండి వినతి పత్రాలు సేకరించి గవర్నర్‌కు అందజేయనున్నట్లు త్రిమూర్తులు తెలిపారు. అందులో భాగంగా మండపేట పట్టణంలోని వైసిపి పార్టీ కార్యాలయం నుంచి రాజారత్న సెంటర్ వరకు ప్రజలకు జరుగుతున్న విషయాలను వివరిస్తూ సంతకాల సేకరణ ర్యాలీ ద్వారా చేశారు. కూటమి ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. నిరుపేదలకు అందాల్సిన వైద్య విద్యను కార్పొరేట్‌లకు అప్పగించడం సమంజసం కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, పట్టణ మున్సిపల్ చైర్మన్ పతివాడ నూక దుర్గారాణి, జడ్పీటీసీ పుట్టపూడి వీర వెంకట సత్యనారాయణ (అబ్బు), ఎంపీపీలు నౌడు వెంకటరమణ, శాకా శ్రీనివాస్, వైసిపి కన్వీనర్లు అడబాల బాబ్జి, గూటం సత్యనారాయణ, పిల్లి శ్రీనివాస్, వెలగల సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ వేగుళ్ల నారయ్య బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరిపురం శ్రీనివాస్, వివిధ విభాగాల సభ్యులు, కౌన్సిలర్లు,ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పీఎంపీలకు వ్యాధులపై అవగాహన..



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) రాజానగరం,రంగంపేట మండలాల ఆధ్వర్యంలో చక్రద్వారబంధం గ్రామంలో ఆదివారం మండల అధ్యక్షులు బుడ్డిగ అప్పారావు అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో రాజమండ్రి జీవీఎస్ మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ కు చెందిన గ్యాస్ట్రో ఎంటీరాలజిస్ట్ డాక్టర్ కె రామ్ గోపాల్ తేజ మాట్లాడుతూ నేడు ఆహారనియమాలలో మార్పుల వలన ఈ జీర్ణాశయ వ్యాధులయిన గ్యాస్ట్రిక్, పెప్టిక్,డ్యుడనల్ అల్సర్లుకు,కామెర్లు, హెపటైటీస్ వైరల్ వ్యాధులకు గురవ్వడం జరుగుతుందని ఈ వ్యాధులపై ప్రతి పీఎంపీ అవగాహన కల్గి ఉండాలని సూచించారు,న్యూరో సర్జన్ డాక్టర్ అద్దేపల్లి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ కు కారణాలు,లక్షణాలు వివరిస్తూ బ్రెయిన్ స్ట్రోక్ లో పీఎంపీ లు చేయు ప్రాథమిక వైద్యం గురించి వివరించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ మానిక్యాంబ(బాల) మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలు ఇబ్బంది పడే గర్భకోశ వ్యాధుల గురించి చక్కగా వివరించారు. ఈ వ్యాధుల పట్ల ఏవిధమైన అవగాహన ఉండాలో తెలిపారు. తొలుత ధన్వంతరి జయంతి పురస్కరించుకుని ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ రాష్ట్ర మీడియా కన్వీనర్,తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కాపా సత్యనారాయణ, కోశాధికారి ఏ నాగేశ్వర రావు,డి వీర్రాజు, డి.గోపి, చంద్రశేఖర్, రత్నకుమార్‌లతో పాటు సభ్యులు హాజరయ్యారు. అనంతరం వైద్యులను సభ్యులను సత్కరించారు.



### ధాన్యం కొనుగోలు కేంద్రాల ఉద్యోగాల్లో

# జనసేనకు అన్యాయం ...?!

**33 కేంద్రాల్లోనూ 99 మందీ తెలుగు దేశం వారే.. - 99లో 33 జనసేనకు ఇవ్వాలని డిమాండ్**

**కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌కు ఫిర్యాదు - సానుకూలంగా స్పందించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరా, వ్యవసాయ శాఖలకు ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఉద్యోగ నియామకాల్లో తమకు అన్యాయం జరిగిందని జనసేన పార్టీ కార్యకర్తలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల రైతు సేవా కేంద్రాల ధాన్యం కొనుగోలు సిబ్బంది నియామకాల్లో సమతూకం పాటించలేదని జనసైనికులు కినుక వహించారు. వివక్షా పూరితంగా వ్యవహరించారు. మొత్తం ఉద్యోగాలు అన్నింటిలోనూ తెలుగు దేశం పార్టీ వారినే నియమించుకున్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన జనసేన పార్టీని విస్మరించారు. వారికి ఉద్యోగాలు ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. తమకు కూడా ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేయాలని జనసైనికులు కోరుతున్నారు. 2020-2023 లో తొలుత ఒక్కో రైతు సేవా కేంద్రానికి రూ. 15,000 ల జీతంతో టెక్నికల్ అసిస్టెంట్, రూ. 12,500 జీతంతో డేటా ఆపరేటర్, రూ. 9,500 జీతంతో హెల్పరును కాంట్రాక్టు పద్ధతిన రెండేళ్ల కాల పరిమితికి నియమించారు. ఈ విధంగా ప్రత్తిపాడు నియోజక వర్గంలో ఒక్కో ధాన్యం కొనుగోలు కేంద్రానికి టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఆపరేటర్, హెల్పరు చొప్పున ముగ్గురు సిబ్బందితో ఏలేశ్వరం మండలానికి 9, ప్రత్తిపాడు మండలానికి 13, శంఖవరం మండలానికి 4, రౌతుల పూడి మండలానికి 7 చొప్పున మొత్తం 33 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటికి ఇప్పటికే 99 మంది ధాన్యం కొనుగోలు సిబ్బందిని కూడా నియమించారు. వీరికి ఏడాది మొత్తం మీద ఖరీఫ్, రబీ రెండు పంటల కాలాలకు మాత్రమే ధాన్యం కొనుగోలు సేవలు ఉంటాయి. వీరిని ఏటేటా పొడిగించుకుంటూ వస్తున్నారు. 2025-2026 ఖరీఫ్, రబీ పంట కాలాలకు సంబంధించి కూడా ఇప్పటి సిబ్బందే కొనసాగుతారు. అయితే నియోజకవర్గంలోని మొత్తం 33 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని 99 మంది ధాన్యం కొనుగోలు సిబ్బందినీ కేవలం తెలుగు దేశం పార్టీకి చెందిన వారినే నియమించారని జన సైనికులు ప్రధానంగా ఆరోపిస్తూ ఉన్నారు. అంతే కాకుండా ఈ మేరకు విజయవాడ రైల్వే డివిజనల్ సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లె నాగేశ్వరరావు నేతృత్వంలో నియోజకవర్గంలోని కొంత మంది జన సైనికులు ఆదివారం కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఇంటికి వెళ్ళి ఆయనకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కూటమి పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలుగు దేశం పార్టీ నాయకురాలు కావడంతో ఈ 99 ఉద్యోగాలనూ కేవలం తెలుగు దేశం పార్టీ వారికే ఇచ్చారని ఎంపీకి వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగు దేశం పార్టీకి చెందిన వారిలో ఏ 33 మంది ధాన్యం కొనుగోలు సిబ్బంది కాంట్రాక్టు ఉద్యోగాలు తొలగిపోయో... బదులుగా ఆ ఉద్యోగాలు జనసేన పార్టీలోని ఎవరిని వరిస్తాయో... సమస్యా పరిష్కారం ఏ రూపం సంతరించు కుంటుందో వేచి చూడాలి మరి ....!

# దాత పందిరి మహాదేవుడు ఆశయాలను కొనసాగిస్తాం..

**పందిరి మహాదేవుడు సత్రం పాలకమండలి ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి దేవాలయంలో అభిషేకం**

**ప్రతి మాసశివరాత్రి రోజున అభిషేకం చేయిస్తాం.. - సత్రం చైర్మన్ రెడ్డి మణేశ్వరరావు**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దాత పందిరి మహాదేవుడు కోటిలింగాల సత్రం, దాత కీ.శే. పందిరి మహాదేవుడు ఆశయాలను కొనసాగిస్తామని సత్రం వ్యవస్థాపకులు పాలకమండలి చైర్మన్ రెడ్డి మణి (మణేశ్వరరావు) చెప్పారు. మాస శివరాత్రిని పురస్కరించుకుని దాత పందిరి మహా దేవుడు పేరున ఆదివారం శ్రీ ఉమా మార్కండేయస్వామి దేవాలయంలో ఘనంగా అభిషేకం చేయించారు. సత్రం పాలకమండలి సభ్యులు, వేద పాఠశాల విద్యార్థులు, ఈవో దగ్గర ఉండి దాత పేరున అభిషేకం జరిపించారు. ఈ సందర్భంగా సత్రం చైర్మన్ రెడ్డి మణి మాట్లాడుతూ తమ పాలక మండలిని నియమించే సమయంలో దాత ఆశయాలకు భంగం కలగకుండా కార్యక్రమాలు చేపట్టాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారని, అందుకు తగినట్లుగా తామంతా పని చేస్తున్నామని చెప్పారు. ప్రతి మాస శివరాత్రి రోజున తన పేరున మార్కండేయ స్వామి దేవాలయంలో అభిషేకం చేయించాలనేది సత్రం వ్యవస్థాపకులు, దాత పందిరి మహాదేవుడు ఆశయాలలో ఒకటని, ఈ విషయాన్ని సత్రం ఈవో తెలియచేయడంతో ఈరోజు తామంతా ఆలయానికి వెళ్ళి అభిషేకం చేయించామని వివరించారు. ఇకపై ప్రతినెల మాస శివరాత్రిరోజున దాత పందిరి మహాదేవుడు పేరున అభిషేకం చేయిస్తామని ఆయన తెలిపారు. పందిరి మహాదేవుడు కోటిలింగాల సత్రానికి అనుబంధంగా ఉన్న వేద పాఠశాలను అభివృద్ధి చేస్తామని, వేదంనేర్చుకునే విద్యార్థులను ప్రోత్సాహించి విద్యార్థుల సంఖ్యన వందకు చేరేలా తామంతా కృషి చేస్తున్నట్లు రెడ్డిమణి చెప్పారు. కార్యక్రమంలో సత్రం డైరక్టర్లు గొర్రెల సత్య రమణి, కాకర్ల పవన్ శర్మ, నల్లంశెట్టి వీరబాబు, యందం ఇందిర,తుళ్లి పద్మావతి, సలాది ఆనంద్, తాడి దుర్గాప్రసాద్, యామాల లక్ష్మీ, జీ వెంకట రామ్ కుమార్, గంట పార్వతి, సత్రం ఈవో తదితరులు పాల్గొన్నారు.

### రాజానగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ

# ప్రమాణ స్వీకార మహోత్సవం



**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజానగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ అభినందన సభ స్థిర వారం ఉదయం రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. చైర్మన్ గా తనకల రమణమ్మ నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కూటమికి చెందిన ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ వేడుకలో మాజీ ఆర్థిక మంత్రి, సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు,రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి, రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, రాజానగరం శాసన సభ్యులు బత్తుల బల రామకృష్ణ,రూడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి,రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణచౌదరి, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,టీడీపీ నాయకులు కొత్తపల్లి ఆశిష్ లాల్,కూడా పాల్గొని నూతన పాలకమండలి సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు, నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులను ఉద్దేశించి, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మార్కెట్‌లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి, రైతులకు సరైన ధర లభించేలా కమిటీ చర్యలు తీసుకోవాలని సూచించారు. బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ రాజానగరం ప్రాంత రైతుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, కొత్త పాలకమండలి రైతులకు మరియు వ్యాపారులకు మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అందించాలని కోరారు. ఈ సందర్భంగా రాజానగరం వ్యవసాయ కమిటీ చైర్మన్ ను తనకల రమణమ్మ నాగేశ్వరరావును,ఏఎంసీ డైరెక్టర్ గా నియమితులైన పెమ్మనబోయిన వెంకటేశ్ ను కొండగుంటూరు గ్రామ టిడిపి నాయకులు కొమ్ము సత్తిబాబు, యార్లగడ్డ నరేష్, పల్లేటి శ్రీను, కొమ్ము రాజేష్, తదితరులు ఆయనను అభినందించారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్య సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి, సాంప్రదాయ దేశీయ వైద్యుల నైపుణ్యత, నమోదు కార్యక్రమం జరిగింది. స్థానిక కోరుకొండ రోడ్డు కల్పవృక్ష ఆయుర్వేద ఫార్మసీ లో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత భగవాన్ ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి శాస్త్రయుక్తంగా షోడశోపచార పూజ నిర్వహించారు. రాష్ట్ర సంఘ గౌరవాధ్యక్షులు ఆకాశం గౌరీష్ బాబు ధన్వంతరి జయంతి విశిష్టతను వివరించగా సభ్యులు అందరూ భక్తి శ్రద్ధలతో పూజాదికాలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయ దేశీయ వైద్యుల నైపుణ్యత, చిరునామా నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంప్రదాయ దేశీయ వైద్యులు రెడ్డి చంద్రశేఖర్, కలిసేట్టి సత్యనారాయణ, రామేన ఆదినారాయణ, ఆకాశం గౌరీష్ బాబు, యర్రా సూర్యనారాయణ, మార్ని జయశంకర్, పి.వసంత కుమార్, దారపు నాగిరెడ్డి, సిబ్బిన ప్రసన్న లక్ష్మి, బి.శేషు కుమారి, రెడ్డి ఉమాదేవి, షేక్ సుబానీ, డి.గౌరీశంకరావు, వెంకటేశ్వరరావు, టి.నాగిరెడ్డి, పాండు రంగారావు, గోవింద రాజులు అధిక సంఖ్యలో దేశీయ వైద్యులు పాల్గొన్నారు.

# పలు జిల్లాల్లో భారీ వర్షాలు



విశ్వం వాయిస్ న్యూస్ : ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం మంగళవారం నాటికి అల్పపీడనంగా మారనుందని తెలిపింది. రాబోయే 48 గంటల్లో ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడి వాయుగుండంగా మారవచ్చని అంచనా వేస్తున్నారు. 21వ తేదీ మధ్యాహ్నం నుంచి వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 22వ తేదీ నుంచి పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నేడు శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# కరువు భత్యం చెల్లింపుపై హర్షం..

**- ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** విశ్రాంత ఉద్యోగులు, ప్రభుత్వోద్యోగులకు కరువు బత్యం కిస్తీ రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనపై ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది, అద్యక్షులు యర్రమోతు ధర్మరాజు అద్యక్షతన సంఘ భవనంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రం లోగల అన్ని ఉద్యోగ సంఘాలతో సమావేశం నిర్వహించి, మన సమస్యలు స్వయంగా విచారించినందుకు క్రుతజ్ఞతలు తెలియ జేసింది, గత ప్రభుత్వంలో పీఆర్సీలో తాత్కాలిక భ్రుతి కంటే ఫిట్మెంట్‌లో కోత, క్వాంటమ్‌లో కోత, రవాణాబత్యం (టీఏ బిల్లు) అర్జిత శలవు ఇవ్వక, ఏపీజీఎల్ఐ, జీపిఎఫ్ చెల్లింపులు నిలిపివేత, పదవీ విరమణ చేసిన వారికీ రాయితీలు బట్వాడా చేయకుండా, మరణించిన వారికి మట్టి ఖర్చులు చెల్లించకుండా, డీఏ బకాయిలు చెల్లించకుండా సదరు సొమ్ములో ఆదాయపన్ను తగ్గింపు ఇటువంటివి దేశ చరిత్రలో ఏరాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి దారుణాలకు ఒడిగట్టలేదు, ఎప్పుడు పింఛన్లు, జీతాలు పడతాయో తెలియక బ్యాంకుల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగి విసుపోయిన వర్గాలకు, చంద్రబాబు ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రతీనెలా మొదటి తేదీనే జీతాల చెల్లించడం తోపాటు నిన్న కరువుబత్యం ప్రకటన పద్నాలుగు లక్షల కుటుంబాలలో సంతోషం నింపింది, ఉద్యోగ, పెన్షనర్లకు గత ప్రభుత్వం బకాయిపెట్టిన వేలకోట్లు అంచెలంచెలుగా చెల్లిస్తారనే ధీమా ఏర్పడింది, ప్రధాన కార్యదర్శి దువ్వూరి కామేశ్వరశర్మ, కోశాదికారి ఉర్రింకల సత్యనారాయణ, వి.వెంకటేశ్వర్లు, తోరం కేశవరావు, బండారు రవీంద్ర, నల్లి విజయ మోహన్, సిహెచ్. నరసింహా రావు, విన్నకోట సాంబశివరావు, శ్రీరంగం వెంకటేశ్వరరావు, కొండా సూర్యనారాయణ, డిఏజెబి ప్రసాద్, శ్రీరాములు, సుబ్బారావు, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఆర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ పురందేశ్వరి



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరి తండ్రి సుబ్రమణ్యం ఇటీవల స్వర్గస్తులైనారు. ఆదివారం రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి కోటి కేశవరంలోని ఏపీఆర్ స్వగృహానికి వెళ్లి, ఏపీఆర్ కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం దగ్గుబాటి పురందేశ్వరి, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు, భాజపా జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, పలువురు ఎన్డీఏ నాయకులు స్వర్గీయ సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డిఏ నాయకులు అడపా సుధీర్ కుమార్, కంటే నాగ కేశవరావు, మద్దిపాటి రజిని, బదిరెడ్డి రాజా, బుద్ధ బాపూజీ, పచారి నరసింహమూర్తి, తగరంపూడి గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# దగ్గుపాటికి ఘన స్వాగతం పలికిన బత్తుల దంపతులు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరికి రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు మధురపూడి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరిని పరామర్శించడానికి, వివిధ కార్యక్రమంలో పాల్గొనడానికి ఢిల్లీ నుండి మధురపూడి విమానాశ్రయం చేరుకున్నారు. ఆమెకు రాజా నగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు మధురపూడి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికి, పూలమాలవేసి సాల్వో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సైనికులు, పలువురు ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

# తనకాల దంపతులను అభినందిస్తూ ఘనంగా సత్కరించిన బొడ్డు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు తనకాల వెంకట రమణమ్మ నాగేశ్వరరావు దంపతుల అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాజానగరంలో నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు తనకాల అభినందన సభకు పలువురు ఎన్డిఏ నాయకులు పెద్ద ఎత్తున విచ్చేసి, తనకాల దంపతులకు అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. రాజమహేంద్రవరం రుడా చైర్మన్ రాజానగరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి తనకాల దంపతులను అభినందిస్తూ, పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గంగిశెట్టి చంటిబాబు, చిట్టిప్రోలు పద్దరాజు, నూనె వెంకన్న, బచ్చు శ్యామల ప్రసాద్, మల్ల అప్పలనరసరావు తదితరులు పాల్గొన్నారు.





## పుష్కర నిధులతో తాగునీటి సరఫరా వ్యవస్థకు

# ప్రాధాన్యత కల్పించాలి

### కమిషనర్ రాహుల్ మీనాను కోరిన సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నాయకులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి పుష్కరాల నేపథ్యంల విడుదలయ్యే నిధులలో నగరంలో తాగనీటి సరఫరా ఆధునీకరణకు తొలి ప్రాధాన్యత కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం కమిషనర్ రాహుల్ మీనాను సిపిఎం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగర ప్రజలకు సురక్షితమైన మరియు తగిన పరిమాణంలో తాగునీటి సరఫరా అత్యవసర సమస్యగా మారిందని, 2011 జనగణన ప్రకారం నగర జనాభా 3.42 లక్షలుగా ఉండగా, 2025 నాటికి నగర పరిమితుల్లో 5 లక్షలు, మెట్రోపాలిటన్ ప్రాంతంలో సుమారు 7 లక్షలకు పెరిగిందని వివరించారు. ఒక వ్యక్తికి రోజుకు 145 లీటర్ల తాగునీటి అవసరం ఉన్న సందర్భంలో, ప్రస్తుత పైపులైన్ వ్యవస్థలు మరియు నీటి శుద్ధి కేంద్రాలు అన్ని కుటుంబాలకు సరిపడే స్థాయిలో సేవలందించలేకపోతున్నాని అన్నారు. ప్రస్తుతం సుమారు 1,10,000 కుటుంబాలు ఉన్న ఈ నగరంలో జనసాంద్రత



ప్రతి చదరపు కిలోమీటరుకు సుమారు 6,400 మందిగా ఉంది. నగరంలో ఉన్న దాదాపు 4,000 కి.మీ. తాగునీటి పైపులు 30 సంవత్సరాల క్రితమే వేసినవి కావడం వలన తరచుగా లీకేజీలు, అవాంతరాలు ఏర్పడుతున్నాయని అన్నారు. ధవళేశ్వరం మరియు కోటిలింగలపేట నీటి శుద్ధి కేంద్రాలలో బ్యాకప్ జనరేటర్లు లేకపోవడంతో విద్యుత్ అంతరాయం సంభవించినప్పుడు నీటి సరఫరా పూర్తిగా ఆగిపోతుందని అన్నారు. ఇటీవలి కాలంలో మునిసిపల్ పరిధిలో విలీనం చేసిన పరిసర గ్రామాలు ఇంకా గోదావరి నీరు అందుకోలేకపోతున్నాయని అన్నారు. వారు బోరు నీరు లేదా ప్రైవేట్ వాటర్ క్యాన్ లపై ధారపడాల్సివస్తోందని వివరించారు. ప్రస్తుతం మునిసిపల్ నీటి సరఫరా దాదాపు 70 మిలియన్ లీటర్లు ప్రతిరోజు ఉన్నప్పటికీ, అన్ని కుటుంబాలకు నిరంతరంగా మరియు సురక్షితంగా నీరు అందడంలేదని తెలిపారు. పాతపైప్ నెట్వర్క్ మరియు ఆధునిక సాంకేతిక పెట్టుబడుల లోపం కారణంగా వేసవి కాలంలో, కొత్తగా విలీనం అయిన ప్రాంతాల్లో సేవల అంతరాయాలు మరింత పెరుగుతున్నాయని అన్నారు. నగరంలో అత్యధిక ప్రాంతాల ప్రజలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతూ, ప్రైవేట్ వాటర్ కేన్లపై ఆధారపడటంతో ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోందని తెలిపారు. నగరంలో పాత పైపులైన్లను కొత్త, దీర్ఘకాలిక పైపులతో మార్పు చేయాలని కోరారు. అన్ని నీటి శుద్ధి కేంద్రాలు మరియు పంపింగ్ స్టేషన్లలో ఆధునిక పరికరాలు, బ్యాకప్ జనరేటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్పొరేషన్‌లో విలీనం చేసిన గ్రామాలు మరియు పరిసర ప్రాంతాలకు శుద్ధమైన గోదావరి నీటి సరఫరా విస్తరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి శుద్ధి కేంద్రాల సంఖ్యను మరియు సామర్థ్యాన్ని పెంచడం వంటి చర్యలు తక్షణం చేపట్టాలన్నారు. రాజమహేంద్రవరం నగరంలోని 5 లక్షలకుపైగా ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు ఈ ప్రాజెక్ట్ ఆధారపడి ఉందని. అందువల్ల గోదావరి పుష్కర నిధుల వినియోగంలో ఈ అంశాన్ని కార్పొరేషన్ అత్యున్నత ప్రాధాన్యతగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పవన్, జిల్లా కమిటీ సభ్యులు బి.పూర్ణిమరాజు, నగర కమిటి సభ్యులు వి.రాంబాబు పాల్గొన్నారు.

## పిపిపి విధానాన్ని

# వెంటనే ఉప సంహరించాలి..

- రచ్చబండలో మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్
- కూటమిని నమ్మి ప్రజలు మోసపోయారని ఆవేదన





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పేదలకు మెరుగైన వైద్యం అందించాలని, పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థులను డాక్టర్లుగా తయారు చేయాలనే సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెచ్చిన 17 మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేయడానికి వీల్లేదని మాజీ ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సిటీ కో ఆర్డినేటర్ మార్గాని భరత్‌రామ్ డిమాండ్ చేసారు. పిపిపి విధానాన్ని ఉప సంహరించుకునే వరకు కూటమి ప్రభుత్వంపై ప్రజల పక్షాన వైసిపి పోరాటం చేస్తుందని ఆయన వెల్లడిరచారు. స్థానిక భారత బొమ్మల వద్ద 28, 29, 30 డివిజన్లకు సంబంధించిన రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించి వైసిపి అధినేత జగన్ ఆదేశాల మేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రజల వద్ద నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్, మాజీ ఎమ్మెల్యే, రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, ఇతర నాయకులు హాజరయ్యారు. మార్గాని మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. చంద్రబాబు, పవన్ ఇచ్చిన హామీలను చూసి ఓట్లేసి మోసపోయాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. ఇప్పుడు సేకరించిన సంతకాలను గవర్నర్‌కు పంపి పిపిపి విధానాన్ని ఉపసంహరించుకునేలా పోరాటం చేస్తామన్నారు. జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కారని ధ్వజమెత్తారు. అమ్మఒడి, రైతు భరోసా, పింఛన్ల కోసం ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. తల్లికి వందనం కింద చంద్రబాబు ప్రభుత్వం బకాయి పడిన 36 వేలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నమ్మి మోసపోయాయని ప్రజలు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, వారికి ఈ మూడేళ్లు అండగా నిలబడి పోరాటం చేస్తామని, మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. నగరంలోని 28, 29, 30 డివిజన్లకు కార్పొరేటర్ అభ్యర్థులుగా బిల్డర్ చిన్నా, సేపేని మునీశ్వరరావు, కాటం రజనీకాంత్ పేర్లను ప్రకటించారు. వారు ప్రజల సమస్యలపై పోరాడుతూ అండగా నిలబడతారన్నారు. రౌతు మాట్లాడుతూ పేదలకు వైద్యం అందించేందుకు జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు డబ్బున్నవాళ్లకు దోచి పెడుతున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద వర్గాలకు విద్య, వైద్యం, పింఛన్లు అమల్లోకి తెచ్చారన్నారు. ఆయన బాటలో నడుస్తూ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలు తెస్తే చంద్రబాబు ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయడం దారుణమన్నారు. వైసిపి నాయకులు మార్తి లక్ష్మి, మజ్జి అప్పారావు, గుర్రం గౌతమ్, పోలు విజయలక్ష్మి, దాసి వెంకటరావు, సంకిస భవానీప్రియ, కానుబోయిన సాగర్,తిరగటి దుర్గ, గణేష్, మార్గాని సురేష్, అనంతలక్ష్మి, కృష్ణవేని, అనురాధ రేగుళ్ల నాని, రోకం శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి సౌరభం




విద్యుద్దీపాల కాంతులను వద్దని,
మట్టి ప్రమిదలతో ఇంటిని అలంకరిద్దాం,
అమ్మవారి కన్నుల్లో వెలుగు జ్యోతులు,
కాంతిమయంగా చూసి ఆనందిద్దాం.

కాలుష్య రహిత సమాజమే లక్ష్యంగా,
మట్టి దీపాలలో జ్యోతులు వెలిగిద్దాం,
పూరి గుడిసెల్లో అమావాస్య చీకట్లు మాయమై,
వెలుగు పుష్పాలతో విరాజిల్లెను ఆకాశం..

మనం అందించే చిన్న పైకంతో,
ప్రమిదల తయారీ కుటుంబాల ఆకలి తీర్చి,
వారి ఇంటి ముంగిట దీపాల తేజం,
ఈ భవ్య దీపావళి సౌరభం చిగురించేలా చేద్దాం

మహిళలు అబల కాదు, సబల అని చాటిన రోజు,
చెడుపై మంచి జయించిన శుభ దినం,
వెలుగు దివ్వెను ఆర్పే వడివడి గాలిని,
తట్టుకొని, దేదీప్యమానంగా వెలుగుతూ,
కష్టాలు క్షణికమని చాటే దీపావళి జరుపుకుందాం

పెద్దలు, పిల్లలు, పాపలు ఒక్కచోట చేరి,
సంతోషంగా దీపాల వెలుగులో మునిగి,
జరుపుకునే ఈ దివ్య దీపావళి,
మనసును ఆనందంతో నింపే పండుగా మలచుకుందాం

ఈ దీపావళి మీ జీవితంలో చీకట్లను తొలగించి,
కొత్త ఆశల వెలుగులను నింపాలని,
బాణాసంచా లేకుండా, ప్రకృతి సౌందర్యంతో,
కాలుష్య రహిత దీపావళిని జరుపుకోవాలని,
మీకు, మీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక
**దీపావళి శుభాకాంక్షలు!**

-:రచన:-
మంజుల పత్తిపాటి,
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,
యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం,
చరవాణి: 9347042218.

## డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు

# పండితుల సత్కారం..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ మాతృ స్వరూపిణి సేవా సంస్థ ఆధ్వర్యంలో పండితులు అజ్జరపు హరిబాబు, సభ్యులు ప్రముఖ వైద్య నిపుణులు విజయభారతి చెస్ట్ ఇనిస్ట్యూట్ అధినేత డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను శనివారం మర్యాద పూర్వకంగా సత్కరించారు. సేవాభావం, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలతో తన వంతు సామాజిక సేవను అందిస్తున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సేవా తత్పరత స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా అజ్జరపు హరిబాబు ప్రశంసించారు. అమ్మవారి ఆశీర్వచనాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆశీర్వదించారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు శాలువా కప్పి జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో విజయ భారతి చెస్ట్ ఇన్సిట్యూట్ జనరల్ మేనేజర్ పెండ్యాల కోదండరామయ్య, మాతృ స్వరూపిణి సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్‌చే స్వచ్ఛభారత్








**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఏ.పీ.ఎస్.ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో ఆదిత్య ఎన్.ఎస్.ఎస్, యూత్ రెడ్ క్రాస్‌కు చెందిన 86 మంది వాలంటీర్లచే ఆదివారం ఉదయం ఈ పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ ఏరివేత, అనవసర మొక్కల్ని తీసివేసి,వ్యర్థ పదార్థాలను తొలగించుట వంటి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆదిత్య బిజినెస్ స్కూల్, ఆదిత్య డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల మరియు యానిమేషన్ వింగ్‌కు చెందిన వాలంటీర్లు పాల్గొని పెద్ద ఎత్తున సేకరించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కె.మాధవ్, అసిస్టెంట్ మేనేజర్ ఎం.అజయ్ బాబు ఎ.టి.ఎం.కమర్షియల్ ఎన్.కిరణ్ కుమార్, రియాజ్, ఎఫ్.ఎస్.ఎస్. కె.సుధాకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. రాజమండ్రి ఆదిత్య విద్యా సంస్థ డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు నాయకత్వంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బి హెచ్ వి రమాదేవి, పోలుకొండ సాయి,ఆకుల శిరీష తదితరులు పాల్గొన్నారు. ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమాన్ని చేపడుతున్న ఇండస్ట్రీస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ వాలంటీర్లను అభినందిస్తూ, వారిని సెలవు రోజున కూడా పంపిస్తున్న తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణికుమార్, ఎస్.కె.ఎన్.రెహమాన్, డి.రామకృష్ణ,ఎం చంద్రశేఖర్‌లు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కృత్రిమ చేతులు అందించిన దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన చేతులు లేని ఏడుగురు దివ్యాంగులకు విలువైన ఆర్టిఫిషియల్ కృత్రిమ చేతులను మంగళగిరి రోటరీ క్లబ్ సహకారంతో ఉచితంగా అందజేసారు. ప్రయాణ ఖర్చులు నిమిత్తం దాతలు ఆర్థిక సహాయం అందించారు. ప్రముఖ స్కూల్ యాజమాన్యం, దేవరపల్లి నవీన్ తదితరులు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరరావు, వేములూరి రాజు పాల్గొన్నారు. కృత్రిమ అవయవాలు కావలసినవారు తమ సంస్థను 9391089381 నెంబరులో సంప్రదిస్తే, ఉచితంగా కృత్రిమ అవయవాలు అందజేస్తామని ఓ ప్రకటనలో తెలియజేశారు.

# రాజానగరం జిజియు విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర





**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు మండల కేంద్రం అయిన రాజానగరంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య జీవన శైలి అలవర్చుకోవడంలో భాగంగా తక్కువ దూరంలో ఉన్న గమ్యస్థానాలకు సైకిల్‌పై గాని నడక ద్వారా గాని చేరుకునేందుకు ప్రయత్నించాలనీ కోరారు. రాజానగరంలోని నూకాలమ్మ గుడి జంక్షన్‌లో వాహనదారులకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు వాయు కాలుష్యం తగ్గించడంపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కల్పించారు. సాధ్యమైనంత వరకు ఇంధన వినియోగాన్ని తగ్గించడం వల్ల వాయు కాలుష్యం తగ్గడంతో బాటు కొంత సొమ్ము కూడా ఆదా అవుతుందని చెప్పారు. అలాగే ఆరోగ్య పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ విషయాలను తమ తల్లిదండ్రులకు బంధువులకు ఇరుగుపొరుగు వారికి అవగాహన కల్పించి మన ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బి.శ్రీనివాస్, భౌతిక శాస్త్రం సహాయ ఆచార్యులు ఎ.శాంతలత తదితరులు పాల్గొన్నారు.




## మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు

మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ థాక్రే ఆరోపించారు. ఓటర్ల జాబితాను సరిచేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా నిర్వహిస్తారని ఎన్నికల సం ఘాన్ని ప్రశ్నించారు. పార్టీ బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశంలో ఆయన ఈమేరకు ప్రసంగిం చారు. అవకతవకలతో కూడిన ఓటర్ల జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే.. అది ఓటర్లకు అవమానకరమని పేర్కొన్నారు. నకిలీలను గుర్తించేందుకు ఓటర్ లిస్ట్‌లను పరిశీలించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. "ప్రాంతీయ పార్టీలను అంతం చేసే కుట్ర జరుగుతోంది. రానున్న ఎన్నికల కోసం రాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని తెలిసింది. ముంబయిలో 8-10 లక్షల మంది, థాణె, పుణె, నాసిక్‌లలో 8-8.5 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇదే జరిగింది. ఇలాగే ఎన్నికలు నిర్వహిస్తే.. అది ఓటర్లను, దేశాన్ని అవమానించడమే అవుతుంది" అని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘాన్ని విమర్శిస్తే అధికార పార్టీలు కలత చెందుతున్నాయని, ఇది వారిని బాధపెడుతోందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే.. తొలుత ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలని రాజ్ థాక్రే డిమాండ్ చేశారు. నకిలీ ఓటర్లను చేర్చడం ద్వారా ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటోందని నేరుగా భాజపా పేరు ప్రస్తావించకుండా ఆరోపించారు. ఓటేసినా.. వేయకపోయినా.. మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోందని, ఇది ఎటువంటి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎస్‌కు దారుణ ఫలితాలు రావడంపై స్పందిస్తూ.. ఓటింగ్ ప్రక్రియే రాజీపడితే తమకు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎలా ఉంటారన్నారు. ఆ ఎన్నికల్లో అధికార పార్టీ ఎలా గెలిచిందో అందరికీ తెలుసన్నారు. మహారాష్ట్రలో గతేడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకొన్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలుమార్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. 2019-24 మధ్య మహారాష్ట్రలో 31 లక్షల మంది ఓటర్లు పెరిగితే.. ఆ తర్వాత ఐదు నెలల్లోనే 41 లక్షలమంది పెరిగారన్నారు. ఇటీవల కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ), ఎంఎన్ఎస్ తదితర ప్రతిపక్ష పార్టీల నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాను సరిదిద్దాలని డిమాండ్ చేశారు.

## 3 లక్షలు దాటిన డిస్‌లైక్‌లు.. యూట్యూబ్‌లో మోదీ 'చెత్త రికార్డు'

భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. తాజాగా మోదీని కీర్తిస్తూ ఒక పాట విడుదల కాగా.. ఆ పాటకు దాదాపు 3 లక్షలకు పైగా డిస్‌లైక్‌లు (వ్యతిరేకంగా) వచ్చాయి. ప్రధాని మోదీ రాజకీయ రంగంలో కీలక పదవుల్లో సేవలందిస్తూ ఇటీవల 25 ఏళ్ల మైలురాయిని అడుగుపెట్టిన విషయం తెలిసిందే. 2000లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమై, 2014 నుంచి దేశ ప్రధానిగా కొనసాగుతూ మోదీ జీ ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు. అయితే మోదీ నాయకత్వాన్ని కీర్తిస్తూ బాలీవుడ్‌కి చెందిన స్టార్ నిర్మాణ సంస్థ టీ సిరీస్ ఒక పాటను విడుదల చేసింది. 'మోదీ హై తో ముంకిన్ హై' అనే పాటను విడుదల చేయగా.. ఇందులో మోదీ పాలన గురించి వివరించారు.


































VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com